WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం, 17 జూలై 2024


సంపుటి: 14, సంచిక: 103, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ: రాజ్‌నాథ్

02



## తిరుమలలో ఆణివారం ఆస్థానం

శ్రీరంగం నుంచి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు సమర్పణ

02





## పాస్‌బుక్ ఆధారంగానే...

# రుణ మాఫీ

### ఈ నెల 18న లక్ష లోపు రుణాలకు చెల్లింపు



### రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రామాణికంగా రుణాలు మంజూరు

కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన

రుణమాఫీ పక్కదారి పట్టకూడదని ఆదేశాలు

రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారు

తెల్ల కార్డు ప్రామాణికతపై విపక్షాల ఆందోళన

కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్ జూలై16 (నిఘా న్యూస్):** పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రెండు లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడిరచారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఎల్లుండి సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ల సమావేశంలో రుణమాఫీ మార్గదర్శకాలపై సీఎం వివరించారు. రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం జీవో ఆర్టీ నంబరు 567 ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డు(ఆహారభద్రత కార్డు)ను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రావిరీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువల్కైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని, రుణాల అసలు, దానికి *మిగతా2లో..*

## ఆగస్ట్15 నుంచి... మహిళలకు ఉచిత ప్రయాణం

కొద్దిసేపటికే ఈ ట్వీట్‌ను డిలీట్ చేసిన మంత్రి

మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి




*అమరావతి జూలై 16(నిఘా న్యూస్): ఏపీలో మహిళలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఉచిత బస్సు ప్రయాణం అమలు తేదీపై అధికారికంగా ప్రకటించింది. ఆగస్ట్ 15వ తేదీ నుంచి రాష్ట్రంలో మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్ అమలు చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సోషల్ విరీడియా వేదికగా వెల్లడిరచారు. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హావిరీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోన్న ప్రభుత్వం తాజాగా ఈ శుభవార్త అందించింది. స్వాతంత్య దినోత్సవం రోజున విశాఖ వేదికగా* *మిగతా2లో..*

## సుప్రీం ఆదేశాలతో తప్పుకున్న జస్టిస్ నరసింహారెడ్డి

ప్రెస్‌మీట్‌లు పెట్టడాన్ని ఆక్షేపించిన సుప్రీం

కెసిఆర్ విచారణ ఎదుర్కోక తప్పదంటున్న నిపుణులు



*న్యూఢిల్లీ జూలై 16(నిఘా న్యూస్): కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్ల కాలంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై విచారణకు అడ్డంకులు తొలిగాయి. జడ్జిని మార్చాలన్న సుప్రీం* *మిగతా2లో..*

## రేషన్ కార్డు లేకున్నా... అందరికీ ఆరోగ్యశ్రీ సేవలు

ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి


అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్ జూలై16(నిఘా న్యూస్):** తెలంగాణలో అవసరం ఉన్న అందరికీ ఆరోగ్య శ్రీసేవలు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం రేషన్ కార్డు ఉన్న వాళ్లకే ఆరోగ్యశ్రీ సేవలు అందించొద్దని అందరికీ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య శాఖపై సవిరీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలో రేషన్ కార్డు లేకపోయినా సరే ఆరోగ్యశ్రీ సేవలు అందాలని ఆ దిశగా విధి విధానాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి సూచించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ *మిగతా2లో..*

## కూతురు కిడ్నాప్ అని ఫిర్యాదు చేస్తే ... హత్య కేసులో ఇరికించిన పోలీసులు

కేసు రీ ఓపెన్ చేయాలని హెూంమంత్రి ఆదేశాలు



**అమరావతి జూలై15(నిఘా న్యూస్):** బాధితులపైనే హత్య కేసు మోపిన గుంటూరు పోలీసులపై హెూంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. నల్లపాడు పోలీసు స్టేషన్‌లో పెట్టిన ఈ కేసును రీఓపెన్ చేసి విచారణ చేయాలని హెూంమంత్రి ఆదేశింశారు. తమ *మిగతా2లో..*



## మానవీయ కోణంలో పాలన సాగాలి

క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం

కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ సూచన

02

## స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ బృందం

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించండి



**హైదరాబాద్ జూలై 16(నిఘా న్యూస్):** పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీలో ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిశారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ విరీడియాతో మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారని తెలిపారు. స్పీకర్ ఆరు మాసాల్లోపు పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మణిపూర్‌లో ఓ ఎమ్మెల్యేను అలాగే డిస్ క్వాలిఫై చేశారని తెలిపారు. అనర్హతపై నిర్ణయాధికారం స్పీకర్‌కే ఉన్నప్పటికీ మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని చెప్పిందని *మిగతా2లో..*

## టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష

అంగన్‌వాడీలకు పదవీ విరమణ ప్రయోజనం: మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్ జూలై16(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం అంగన్ టీచర్లు, హెల్పర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ. లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు రహమత్ నగర్‌లో జరిగిన అమ్మమాట- అంగన్ వాడీ బాట కార్యక్రమంలో మంత్రి సీతక్క ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో జీవో ఇస్తామని చెప్పారు. అంగన్ వాడీ సిబ్బందికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. జీవో 10 రద్దు చేయాలని,తమ *మిగతా2లో..*

## పంటల బీమా అమలుకు మంత్రుల కమిటీ



ఉచిత ఇసుకలో వేలు పెట్టి చెడ్డపేరు తేవద్దు

మంత్రులకు చంద్రబాబు సూచన

*అమరావతి జూలై16(నిఘా న్యూస్): ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల* *మిగతా2లో..*

## కవితక్కా ... గెట్ వెల్ సూన్



జైలులో అస్వస్థత ఆసుపత్రికి తరలింపు

*న్యూఢిల్లీ జూలై16(నిఘా న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం మధ్యాహ్నం వరకూ కూడా ఆరోగ్యంగానే ఉన్న ఆమె ఒక్కసారిగా అనారోగ్యంగా ఉన్నట్లు తీహార్ జైలు సిబ్బంది. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం దీన్ దయాల్ ఆస్పత్రిలో కవితకు చికిత్స అందిస్తున్నారు. అయితే కవితకు ఏమైంది, ఏ విషయంలో ఆస్పత్రికి తీసుకెళ్లారనే దానిపై ఇంతవరకూ క్లారిటీ రాలేదు. ఆస్పత్రి* *మిగతా2లో..*

## కూతురు కిడ్నాప్ అని ఫిర్యాదు చేస్తే ... హత్య కేసులో ఇరికించిన పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

కుమార్తెను కిడ్నాప్ చేశారని ఫిర్యాదు చేసేందుకు వెళ్తే హత్య కేసు పెట్టి ఖాకీలు వేధింపులకు గురిచేసిన సంఘటనపై ఫిర్యాదు చేశారు. నల్లపాడుకు చెందని శంకరలీలా తన కుమార్తెను కిడ్నాప్ చేశారని నల్లపాడు పోలీసులకు గతంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన శంకర లీలాపై హత్య కేసు పెట్టి వేధింపులకు నల్లపాడు పోలీసులు గురిచేశారు. రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ సంఘటనపై సచివాలయంలో హెూంమంత్రిని కలిసి శంకరలీల చెప్పారు. తప్పుడు ఆరోపణలు చేసి ఖాకీలు వేధించారని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. వెంటనే ఈ కేసును రీఓపెన్ చేసి ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని హెూంమంత్రి అనిత ఆదేశించారు. వెంటనే తనకు నివేదిక ఇవ్వాలని గుంటూరు పోలీసు ఉన్నతాధికారులకు హెూం మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

## పంటల బీమా అమలుకు మంత్రుల కమిటీ



(మొదటిపేజీ తరువాయి)

ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలన్నారు. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సవిరీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసిందని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశం నాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.

## స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ బృందం



(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్ అన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుని రాహుల్ గాంధీ ఫోజులు కొడుతూ బయట ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే అక్కడ ఫిరాయింపులపై కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. గోవాలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పార్టీ మారబోమని ప్రమాణం చేయించారన్నారు. పార్టీ ఫిరాయింపులు అనైతికమని స్పీకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. స్పీకర్ ఆ పది మందిపై అనర్హత వేటు వేస్తారని నమ్మకం ఉందన్నారు. కడియం శ్రీహరి ముందు నుంచే కోవర్ట్‌గా ఉన్నారని అనుమానం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఓడిపోయిన అభ్యర్థులు కార్యక్రమాలు చేస్తున్నారని అధికారులు వారిని స్టేజి విరీద కూర్చోబెడుతున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరారు. అనంతరం వారు విరీడియాతో మాట్లాడుతూ పార్టీ కండువాలు కప్పుకుని ఓడిన అభ్యర్థులు చెక్కులు పంపిణీ చేస్తున్నారన్నారని సబిత అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు రివ్యూ చేస్తే వచ్చే అధికారులను సస్పెండ్ చేస్తున్నారని తెలిపారు. ఇదేనా ప్రజాస్వామ్యం, పాలన ఎటువైపు పోతుందని ప్రశ్నించారు. ప్రజల పక్షాన పోరాడితే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. తమ హక్కులను పరిరక్షించాలని స్పీకర్‌ను కోరినట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఇలా జరక్కుండా చూడాలని విజ్ఞప్తి చేశామని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత పద్మారావు అన్నారు. ప్రారంభాలకు, చెక్కుల పంపిణీకి ఓడిన అభ్యర్థులను అనుమతి ఇస్తున్నారన్నారు. మరి ఓడిన అభ్యర్థులను అసెంబ్లీలోకి కూడా అనుమతిస్తారా అని స్పీకర్‌ను అడిగినట్లు తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో స్పీకర్‌ను పార్టీ ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ పాటించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఎమ్మెల్యేలు వినతి పత్రం ఇచ్చారు.

## టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలను పరిష్కరించాలని అంగన్ వాడీ టీచర్లు,హెల్పర్లు, గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. జూలై 15న సీఐటీయూ ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ఎమ్మెల్యేల ముట్టడికి యత్నించారు అంగన్ వాడీలు. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో అంగన్ వాడీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పాస్‌బుక్ ఆధారంగానే... రుణ మాఫీ

(మొదటిపేజీ తరువాయి)

వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్టు ప్రకటించటంతో విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు నిబంధనపై సీఎం స్పష్టత ఇచ్చారు. రెండు లక్షల రుణమాఫీకి సంబంధించి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. కొన్ని వివరణాత్మక అంశాలతో రుణమాఫీ చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించి, నోడల్ అధికారి నేతృత్వంలో రెండు లక్షల రుణమాఫీ అర్హులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడిరచింది. రేషన్ కార్డు ప్రమాణికంగా ముందుగా స్వల్పకాలిక రుణాలను మాఫీ చేస్తామని చెప్పింది. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ ఇటు బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి. రుణమాఫీ మార్గదర్శకాలతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని



ప్రతిపక్షాలు విమర్శిస్తే, రేషన్ కార్డు ప్రామాణికతపై ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొడుతున్నాయని, అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రెండు లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడిరచింది. జూల్కై 18న సాయంత్రంలోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి. అదే రోజు రైతు వేదికల్లో

రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడించింది. ఇదిలావుంటే రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొన్నారు. రేషన్ కార్డ్ తప్పనిసరి నిబంధనతో రైతులకు అన్యాయం జరుగుతుందని, బీఆర్ఎస్ హయాంలో ఆంక్షల్లేకుండానే రుణమాఫీ చేసినట్లు తెలిపారు. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని,పీఎం కిసాన్ నిబంధనల వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు అన్నారు.

# తిరుమలలో ఆణివారం ఆస్థానం

**తిరుమల జూలై 16(నిఘా న్యూస్):** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివారి ఆస్థాన మహెూత్సవాన్ని టిటిడి అధికారులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఉదయం ఆనంద నిలయంలోని మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామిలను అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లకీపై తిరుమల పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్, చిన్న జీయర్, ఇఒ, అధికారులు పాల్గన్నారు. ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతి నాడు ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. ఆణివార



ఆస్థానం పర్వదినంనాటి నుండి టిటిడి వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరంగం శ్రీ రంగనాథస్వామి తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం ఉదయం శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కన గల తిరుమల పెద్ద జీయర్‌స్వామి మఠంలో శ్రీవారి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి శేఖర్ బాబు, తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం కలిసి పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నాలుగు మాడ వీధుల ప్రదక్షిణగా ఆలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి కుమార గురుబాలన్, శ్రీరంగం ఆలయ ఆలయ జాయింట్ కమిషనర్ మరియప్పన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

**శ్రీనగర్ జూలై16(నిఘా న్యూస్):** జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తున్నట్టు ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు, కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారు జామున ఉ



గ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదల్కైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు. గతవారం కథువాలో ఐదుగురు సైనికులు మరణించారని, ఆ తర్వాత ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ అని చెప్పారు. కాగా జమ్మూ ప్రాంతంలో తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ఆర్మీని కోరారు. దీంతో బలగాలు రంగంలోకి దిగి జ్లలెడ పడుతూ ఉగ్రమూకలను ఏరివేస్తున్నాయి.

# ఆగస్ట్ 15వ నుంచి... మహిళలకు ఉచిత ప్రయాణం

(మొదటిపేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించే ఛాన్స్ ఉంది. అయితే, మంత్రి కొద్దిసేపటికే ఈ ట్వీట్‌ను డిలీట్ చేశారు. ఇప్పటికే 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' పథకం పొరుగు రాష్ట్రాల్కైన తెలంగాణ, కర్ణాటకల్లో విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా రాష్ట్రాలలో పథకం అమలు తీరును అధ్యయనం చేసిన రాష్ట్ర అధికారుల బృందం దీనిపై పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. పథకం అమల్కైతే ఆర్టీసీపై పడే భారం, ఆర్థికంగా ఎలాంటి చర్యలు చేపట్టాలి, ఎదురయ్యే సమస్యలు వంటి వాటిపై వివరాలను అందులో పొందుపరిచారు. వీటన్నింటినీ పరిశీలించిన సర్కారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రూట్లలోనూ ఆగస్ట్ 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేసే దిశగా చర్యలు చేపట్టింది.

మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను సైతం ఆగస్ట్ 15వ తేదీ నుంచే ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. నిరుపేదలకు రెండు పూటలా కడుపు నింపేలా తొలిదశలో 183 అన్న క్యాంటీన్లను ప్రారంభించేలా చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి ఇప్పటికే అధికారులు క్యాంటీన్ల ఏర్పాటుకు టెండర్లు పిలవగా ఈ నెల 22 వరకూ గడువు ఉంది. ఈ నెలాఖరులోగా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే సంస్థలకు టెండర్లు ఖరారు చేయనుంది. గతంలో ఉన్న అన్న క్యాంటీన్ల భవనాలను రూ.20 కోట్లతో ఇప్పుడు మరమ్మతులు చేస్తున్నారు. అటు, క్యాంటీన్ల నిర్వహణ కోసం దాతల నుంచి విరాళాలు సేకరించాలని సర్కారు భావిస్తోంది. ఇందు కోసం ఓ ట్రస్ట్ ప్రారంభించి, ప్రత్యేక వెబ్ సైట్ సైతం అందుబాటులోకి తీసుకురానున్నారు. దాతలు ఇచ్చే విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. కాగా, క్యాంటీన్లలో గతంలో కేవలం రూ.5కే ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించేవారు. ఇప్పుడు కూడా అవే ధరలతో భోజనం అందించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నెల రోజుల్లోనే హావిరీల అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తొలుత పింఛన్ల పెంపు, డీఎస్సీ ఉద్యోగాల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక పంపిణీ, అన్న క్యాంటీన్ల ఏర్పాటు వంటి వాటిపై ముందడుగు పడిరది. సీఎం చంద్రబాబు పింఛన్ జుల్కై 1 నుంచి రూ.4 వేలకు పెంచుతామన్న హావిరీని వెంటనే అమలు చేశారు. ఏప్రిల్ ఎరియర్లతో కలిపి ఒకేసారి రూ.7 వేలను పింఛనుదారులకు అందజేశారు. అలాగే, ఇటీవల ఉచిత ఇసుక విధానాన్ని సైతం ప్రారంభించి ఇందుకు తగిన మార్గదర్శకాలను సైతం విడుదల చేశారు. తాజాగా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుపైనా ఆదేశాలు జారీ చేశారు.

## సుప్రీం ఆదేశాలతో తప్పుకున్న జస్టిస్ట్ నరసింహారెడ్డి



(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలతో ప్రస్తుత కమిషన్ జడ్జి జస్టిస్ నరసింహారెడ్డి తన పదవి నుంచి తప్పుకున్నారు. కమిషన్ విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్ కమిషన్ చైర్మన్ గా ఉంటూ ప్రెస్ విరీట్ ఎలా పెడతారని, తన అభిప్రాయాల్ని ఎలా వెలిబుచ్చాతారని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. న్యాయమూర్తి న్యాయం చెప్పడమే కాకుండా నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. విద్యుత్ కమిషన్ చైర్మన్ గా మరొక జడ్జిని నియమించాలని సూచించారు. చీఫ్ జస్టిస్ సూచనకు తెలంగాణ ప్రభుత్వ లాయర్ అంగీకరించారు. మధ్యాహ్నం తర్వాత కొత్త విద్యుత్ కమిషన్ చైర్మన్ గా ఎవరిని నియమిస్తారో చెప్పాలన్నారు. విద్యుత్ కమిషన్ నియామకం, ఆ కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి ముందుగానే అభిప్రాయాలు చెప్పడం వంటి వాటిపై కేసీఆర్ మొదటి నుంచి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారం, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం తదితర అంశాలపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ వేయగా కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. తనను విచారణకు పిలవకూడదంటూ గులాబీ బాస్ తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. కమిషన్ చైర్మన్ చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ముందే నిర్ణయానికి వచ్చినట్లుగా ప్రెస్ విరీట్లు పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టుకు వెళ్లే ముందు హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ అనుకూల ఫలితం రాకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ 1952, విద్యుత్తు చట్టం-2003కి అది విరుద్ధమని దాన్ని రద్దుచేయాలని కేసీఆర్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. విద్యుత్తు కొనుగోళ్లపై వివాదం ఉంటే, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండళ్లు తేల్చాలే తప్ప, దానిపై విచారించే అధికారం కమిషన్‌కు లేదని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ప్రస్తుత విద్యుత్ కమిషన్ చైర్మన్ ప్రెస్ విరీట్ పెట్టడంపైనే అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యక్తం చేసిన అభ్యంతరాల్లో అది కూడా ఒకటి. కొత్త న్యాయమూర్తి పేరును చెప్పిన తర్వాత విచారణ కొనసాగించడానికి సుప్రీంకోర్టు అనుమతి ఇస్తే, అది కేసీఆర్ కు ఇబ్బందేనని భావిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇక కేసీఆర్‌కు అన్ని దారులు మూసుకుపోయినట్లే అనుకోవచ్చు. కమిషన్ విచారణను ఆయన ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ అసలు కమిషనే చట్ట విరుద్ధం కాబట్టి విచారణ ఏం ఉండదని అనుకుంటున్నారు. అయితే జడ్జిని మార్చడం ద్వారా విచారణ కొనసాగనుంది.

## కవితక్కా... గెట్ వెల్ సూన్

(మొదటిపేజీ తరువాయి)

వర్గాలు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్య బృందం కలిసి విరీడియాతో మాట్లాడే ఛాన్స్ ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ నేతలను ఆస్పత్రికి పంపి, ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అగ్రనేతలు కోరారు. దీంతో గులాబీ నేతలు దీన్ దయాల్ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఇవాళ రాత్రికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులు ఢల్లీకి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిసింది. హెల్త్ బులెటిన్‌ను బట్టి ఢిల్లీకి వెళ్లాలా వద్దా, అనేది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. మరోవైపు టీవీలు, సోషల్ విరీడియాలో వార్తలు చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, అభిమానులు కంగారుపడుతున్నారు. కవిత ఆరోగ్యంగా ఉండాలని కార్యకర్తలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఇక సోషల్ విరీడియా వేదికగా అయితే.. 'గెట్ వెల్ సూన్ అక్కా..' అంటూ పెద్ద ఎత్తున కామెంట్స్ చేస్తున్నారు.

## రేషన్ కార్డు లేకున్నా... అందరికీ ఆరోగ్యశ్రీ సేవలు



(మొదటిపేజీ తరువాయి)

కార్డుకు లింకు పెట్టొద్దన్నారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని, ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదల చేయాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషకం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్‌కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు. ఇదిలావుంటే ఆరోగ్య శ్రీకి రేషన్ కార్డుతో పని లేకుండా చేసిన సీఎం మిగతా వాటికి కూడా ఇదే సూత్రం వర్తింపజేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు రుణమాఫీకి కూడా రేషన్ కార్డు ఇతర పత్రాలు లేకుండానే ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని అన్నారు. రేషన్ కార్డుకు ఆరోగ్య శ్రీ లింకు పెట్టవద్దని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నాం. ఇదే సూత్రాన్ని రైతు రుణమాఫీకి వర్తింపజేయాలని రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నా. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పాస్ బుక్ నే రుణమాఫీ కి ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు.

# మానవీయ కోణంలో పాలన సాగాలి

### క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం

### కలెక్టర్ల సదస్సులో సిఎం రేంవత్ సూచన

**హైదరాబాద్ జూలై16(నిఘా న్యూస్):** ప్రభుత్వానికి కళ్లు, చెవులు విరీరేనని కలెక్టర్లతో సిఎం రేవంత అన్నారు. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు. కనుక ప్రజల మనసెరిగి ప్రవర్తించాలని అన్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. ఏసీ గదులకే పరిమితమైతే విరీకు కూడా సంతృప్తి ఉండదు. డిసెంబర్ 24న కలెక్టర్లతో తొలిసారి భేటీ నిర్వహించాం. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి లబ్దిదారులను గుర్తించాలని ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడికి వచ్చినవారున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చు. తెలంగాణను విరీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి. ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలి. ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకునేలా పనిచేయాలని రేవంత్ అన్నారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించనున్నారు. 9 కీలక అంశాలతో ప్రభుత్వం ఎజెండా రూపొందించింది. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం %-% కాలానుగుణ పరిస్థితులు, ఆరోగ్యం %-% సీజనల్ వ్యాధులు, వన మహెూత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతి భద్రతలు %-% ఇతర భద్రతాపరమైన అంశాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం తదితర అంశాలను అందులో ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. పలు ముఖ్యమైన అంశాలపై అధికారులు వ్యవహరించాల్సిన తీరుపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్దిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించామని తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో విరీ నిర్ణయాలు ఉండాలి. ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకునేలా విరీరు పనిచేయాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి.. విరీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత విరీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే' అని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85వేలు ఖర్చు పెడుతోందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకమన్నారు. విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు



సూచించారు. ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారని అలాగే కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితనం ఉండాలని తెలిపారు. ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సిఎస్ శాంతి కుమారి, వివిధ జిల్లాల కలక్టర్లు,ఎస్పీలు, ఇతర ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.



చాదర్ ఘాట్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గోల్నాక డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి దూసరి లావణ్య గౌడ్.
*-గోల్నాక, జూలై 16 (నిఘా న్యూస్):*


## జిహెచ్ఎంసి ఉద్యోగుల బోనాల జాతర

### హాజరైన మెడికల్ ఆఫీసర్ డా.హేమలత



**అంబర్ పేట్, జూలై 16 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అంబర్ పేట్ సర్కిల్-16 వార్డ్ 28, 2బి ఉద్యోగుల ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత దేవాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాచిగూడ వార్డ్ కార్యాలయం ఆవరణలోని ఆలయంలో జరిగిన ఈ వేడుకల్లో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, సానిటరీ సూపర్వైజర్ తిరుపతి నాయక్ లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూత రాజుల నృత్యాలు, శివశక్తుల పూనకాల నడుమ అమ్మవారికి తొట్టెలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ జవాన్లు ఎల్లేష్, యాదగిరి, ప్రేమానందం, శ్రీనివాస్, రవీందర్, అశోక్, మహేందర్, లక్ష్మీనారాయణ, బాబు, రాందాస్, సిబ్బంది శ్రీహరి, మల్లేష్, తులసిరాం, బాల్రాజ్, రాజ్ కుమార్, కిషోర్, శ్రవణ్, నరేష్, మహేశ్వరి ఈదమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన కౌన్సిలర్ గోలి మహేష్



**వేములవాడ, జులై 16 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వివరాల్లోకి వెళ్తే కుడుకుల సుజాత అనే గర్భిణి రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కౌన్సిలర్ గోలి మహేష్, పేషెంట్ కు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన గోలి మహేష్ కు సుజాత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గోలి మహేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో సామాజిక స్పృహ ఉండాలని, రక్తదానం ప్రతీ ఒక్కరూ చేయాలని పిలుపునిచ్చారు,తాను ఇప్పటి వరకు 32 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు.

## వీధి కుక్కలను నియంత్రించండి

### మున్సిపల్ కమిషనర్ కు బిజేపీ వినతి



**మేడ్చల్, జులై 16 (నిఘా న్యూస్):** బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ ఆధ్వర్యంలో వీధి కుక్కల వలన జరిగే ప్రమాదాల గురించి మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడతూ మేడ్చల్ మున్సిపల్ ప్రతి గల్లీలో విధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ చిన్న పిల్లలకు చాలా ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి. లవంగ శ్రీకాంత్, బి జె వైఎం అధ్యక్షులు వంశీ వంజరి బీజే వైఎం రాఘవరెడ్డి, మహేష్ గౌలీకర్ నరసింహ రెడ్డి, సురేష్, శ్రీకాంత్ మల్లన్న, సురేష్ ప్రభు శివ,చంద్రమోహన్ శ్రీనివాస్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట



**రామంతపూర్, జూలై 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతపూర్ సెక్టార్ పరిధిలోని పాత రామంతాపూర్ లో మంగళవారం అంగన్వాడీ టీచర్లు వీధి వీధి తిరుగుతూ అమ్మ మాట-అంగన్వాడి బడి బాట ప్రచారం నిర్వహించారు. రెండున్నర సంవత్సరం నుండి ఆరు సంవత్సరాల వరకు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు,కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో.. గురుకుల పాఠశాల సమస్యలకు పరిష్కారం



## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ

**వైరా, జూలై 16 (నిఘా న్యూస్):** వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, 750 మంది విద్యార్థినీలు ఉన్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు, మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలు లేక పేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, వివిధ శాఖల అధికారుల దృష్టికి సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం తీసుకు రావడంతో సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం దృష్టి సారించారు. గత ఆదివారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం, పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్ లతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 750 మంది విద్యార్థినీలకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, పురుగుల బియ్యం అన్నం పెడుతున్నారని, ఆర్.ఓ.ఆర్ వాటర్ ప్లాంట్ చెడిపోయి 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు మరమ్మతులు చెపట్టలేదని, వీధి లైట్లు లేక రాత్రిపూట పురుగులు, పాములు వస్తున్నాయని విద్యార్థినీలు సిపిఎం బృందంతో తమ ఆవేదన వ్యక్తం చేయడంతో సిపిఎం నేత భూక్యా వీరభద్రం సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వేంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, వాటర్ ప్లాంట్ బాగు చేసి పరిశుభ్రమైన మంచినీరు అందించాలని, అధికారులను, సన్న బియ్యం సరఫరా చేయాలని స్థానిక తాహాశీల్దార్ ను, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మెడికల్ క్యాంపు ఎర్పాటు చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మాలతిని కోరారు.సోమవారం ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. సోమవారం రాత్రి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సిపిఎం నేత భూక్యా వీరభద్రంతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వారం రోజుల్లో మరో భవనానికి విద్యార్థినీలను మార్చి మౌలిక వసతులు కల్పిస్తామని, ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ నునావత్ సాగర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, సిపిఎం వైరా మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్

## బేషరతుగా రైతు రుణమాఫీ చేయాలి



**బాలాపూర్, జూలై 16 (నిఘా న్యూస్):** రైతు రుణ మాఫీ కొరకు రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధనతో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేయడాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నాబార్డ్ వంటి బ్యాంకులు రుణాలు ఇచ్చి రీ షెడ్యూల్ చేశాయని అటువంటి రుణాలను కూడా మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం వచ్చిన నెల రోజులలో రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారం లోకి వచ్చి ఏడు మాసాలైన రుణమాఫీ చేయకుండా ఇప్పుడు కొర్రీలు పెడుతూ రైతులను మరోసారి మోసం చేస్తోందని అన్నారు. కౌలు రైతుల సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు? గత ప్రభుత్వం విడతలవారీగా రుణ మాఫీ చేస్తున్నదని, తాము అధికారంలోకి రాగానే ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని వాగ్దానాన్ని ఇచ్చి, ఇప్పుడు మోసపూరిత జీఓ తో రైతులను దగా చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఎటువంటి నిబంధనలు లేకుండా బేషరతుగా రుణమాఫీ చేయాలని, లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం, ఇబ్రాహీం, ఎల్ బాల్ రాజ్, అనీల్ కుమార్, ఎల్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అధికారుల ఇష్టా రాజ్యం

## ఆర్టీసీ బస్సు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి



**అంబర్ పేట్, జూలై 16 (నిఘా న్యూస్):** ఆర్టీసీ బస్సు ఏ సమయానికి వస్తుందో తెలియదు. ఈరోజు ఒక టైం, రేపు మరో టైము. ఆర్టీసీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటం వలన వివిధ కళాశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తా నుంచి బయలుదేరే ఆర్టీసీ బస్సులా పరిస్థితి. ఉప్పల్ డిపోకు చెందిన113 ఎం/ జెడ్ ఆర్డినరీ బస్సు పటేల్ నగర్ చౌరస్తా నుంచి ప్రతిరోజు గతంలో ఉదయం ఎనిమిది గంటల పది నిమిషాలకు బయల్దేరి మెహదీపట్నం వెళ్ళేది. ఈ సమయం వివిధ కళాశాలకు వెళ్లే విద్యార్థులకు పూర్తిగా అనుకూలంగా ఉండేది. అయితే గత మూడు రోజుల నుంచి ఈ ఆర్టీసీ బస్సు టైమింగ్ మార్చారు. ఉదయం 8 గంటలకే ఈ బస్సు బయలుదేరుతుండటంతో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు ముందే వెళ్ళిపోతుండడంతో విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. విద్యార్థులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాత టైమింగ్ ప్రకారమే ఉదయం 8 గంటల పది నిమిషాలకు బస్సు నడపాలని, కొత్త టైమింగ్ ను రద్దు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. అయితే బస్సు టైమింగ్ మార్చడంపై మంగళవారం కొంతమంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సు కండక్టర్ ను వివరణ అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాత టైమింగ్ ప్రకారమే పటేల్ నగర్ నుంచి బస్సు నడపాలని కోరారు.

# భేషరతుగా రైతుల రుణాన్ని మాఫీ చేయాలి



## ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం

**కొత్తగూడెం, జులై 16 (నిఘా న్యూస్):** రైతులు తీసుకున్న రుణాలపై ఎలాంటి పరిమితులు విధించకుండా పూర్తి స్థాయిలో ఒకే దఫా రుణాలు మాఫీ చేయాలనీ, రైతు భరోసా అర్హత పరిమితిని 15 ఎకరాలకు పెంచాలని ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐకెఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరైందికాదని,రేషన్ కార్డు నిబందను తొలగించి ప్రతిఒక్కరికి రుణమాఫీ చేయాలని కోరారు.కౌలు రైతులకు సరైన గుర్తింపు లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని, వీరిని గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, కౌలురైతులకు కూడా రైతుబంధు అమలు చేయడంతో పాటు రుణాలు అందించాలని కోరారు. సాగులో ఉన్న పోడు రైతులకు పట్టాలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.డాక్టర్ స్వామినాధన్ కమిషన్ సిఫారసు మేరకు రైతులకు గిట్టు బాటు ధర అమలు చేయాలనీ కోరారు.వ్యవసాయ యంత్రాలు,ఎరువులు, పురుగు మందులు పూర్తి స్థాయిలో సబ్సిడీ అందించాలని కోరారు.భూముల సర్వే చేపట్టి రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్ రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, పూర్ణచందర్ రావు, కుమారి హన్మంతరావు, తాళ్లూరి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్



**వేములవాడ, జులై 16 (నిఘా న్యూస్):** దశాబ్ది బోనాల ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేసే బోనాల చెక్కుల కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లోని శేరిలింగంపల్లిలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శేరిలింగంపల్లి లోని శ్రీ విజయ గణపతి స్వామివారిని, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,నిర్వాహకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

## మేడ్చల్ లో అమ్మ మాట అంగన్వాడి బాట



**మేడ్చల్, జులై 16 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు కండ్లకోయలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పుట్టిన ప్రతి బిడ్డను రెండున్నర సంవత్సరాలు దాటగానే అంగన్వాడికి పంపించాలని ప్రతి తల్లి తెలుసు కోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఇప్పటి విద్యా విధానాల్లో ఎల్కేజీ, యూకేజీ మొదటి ప్రాథమిక రెండు సంవత్సరాల విద్యను అంగన్వాడీ లోనే కొనసాగించాలి. మహిళలు గర్భము దాల్చినప్పటి నుండి పెరిగి పెద్దది అవ్వడానికి శిశువు ఆరోగ్యంగా తగిన బరువుతో తగిన ఎత్తుతో, ఎలాంటి రోగాలు రాకుండా అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు సూచనలు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. సమాజంలో అంగన్వాడీ కేంద్రాలు పిల్లలు భవిష్యత్తులో సమగ్ర అభివృద్ధి సాధించే లక్ష్యంగా అంగన్వాడీలు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు లత, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.


## హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగి వుండాలి



**శ్రీకాకుళం, జూలై 16 (నిఘా న్యూస్):** ప్రతీ ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగి వుండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్ తేజ చక్రవర్తి మల్ల అన్నారు. హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతి రిట్ పిటిషిన్ (పిల్) నెం.116 అఫ్ 2024 తీర్పు ప్రకారం జూలై 16,2024న ఇచ్చిన తీర్పుపై మంగళవారం టెక్కలి పట్టణంలోని అంబేద్కర్ కూడలి గోపీనాధపురం కూడలిలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో అతను మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు కూడా హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగివుండాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని, అలాగే ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిభందనలు పాటించాలని సూచించారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డి.వి.వివేకానంద, ఇతర న్యాయవాదులు టెక్కలి టౌన్ ఎస్ఐ టి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్లకు మంత్రుల నివాళులు





**శ్రీకాకుళం, జూలై 16 (నిఘా న్యూస్):** జమ్మూకశ్మీర్లోని దోడా జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల ఘటనలో ఆర్మీ సైనికుల మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం వల్లభరాయుడుపేట గ్రామానికి చెందిన సనపల జగదీశ్వరరావు, సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామానికి చెందిన డొక్కరి రాజేష్ మృతి ఎంతో బాధ కలిగించిందని విచారం వ్యక్తం చేశారు.దేశం కోసం, దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన జగదీశ్వరరావు,రాజేష్ లకు దేశ ప్రజలంతా ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు.దేశ ప్రజల రక్షణ కోసం అను నిత్యం పనిచేస్తున్న జగదీశ్వరరావు, రాజేష్ కుటుంబ సభ్యులకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిగా మందుముల విజ్ఞేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం విజ్ఞేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

*-ఉప్పల్, జూలై 16 (నిఘా న్యూస్):*




జిల్లా బీజేపీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన బీజేపీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, బీజేపీ నాయకులు గోపు బాలరాజు, మోటూరి మధు తదితరులు పాల్గొన్నారు.

*-వేములవాడ, జులై 16 (నిఘా న్యూస్):*


## మురుగు నీటితో ప్రబలుతున్న రోగాలు



**పహాడీషరీఫ్, జులై 16 (నిఘా న్యూస్):** జల్ పల్లి మున్సిపల్ కేంద్రంలోని 16 వ వార్డులో వీకర్ సెక్షన్ కాలనీలో మురుగు పరుగుతో పరేషాన్ అవుతున్నామని బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ అబ్బాస్, వార్డు వాసులు అంజయ్య, బిక్షపతి, కరీం, మహబూబ్, ప్రకాష్ తదితరులు అంటున్నారు. వారు మురుగు నీటిని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మ్యాన్ హోల్ పొంగి డ్రైనేజ్ వాటర్ రోడ్లపై ప్రవహిస్తుందని నిత్యం మురుగు నీరు పారడంతో తీవ్ర అవస్థలు గురవుతున్నామని తెలిపారు. రహదారి మధ్యలో మురుగు నీరు నిత్యం పారు తుండడంతో బస్తీ వాసులు ప్రతిరోజు నరకం అనుభవిస్తున్నారు. బస్తీ వాసులకు ముఖ్యంగా డ్రైనేజీ పారుతున్న దగ్గర నివసిస్తున్న వాళ్లకు చాలా విపరీతమైన దుర్వాసన దోమల వల్ల అనారోగ్య బారిన పడి హాస్పిటల్ పాలవుతున్నారన్నారు. సమస్యను అధికారులు త్వరగా పరిష్కరించాలని వారు కోరారు.

## రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ కు సన్మానం

### పీర్జాదిగూడలో గ్రంధాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



**మేడిపల్లి, జూలై 15 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్ ను తన కార్యాలయంలో పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ఓయూ విద్యార్థి నాయకులు వెంకట్ నాయక్ మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంధాలయాలు జ్ఞానభాండారాలు. పీర్జాదిగూడ ప్రాంతంలో అన్ని వసతులతో కూడిన ఆధునిక గ్రంధాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ గ్రంధాలయం పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, వయోజనులకు ఉపయోగపడేలా ఉండాలని కోరారు. ఇక్కడ పుస్తకాలు, పఠనాలయం, ఇంటర్నెట్ సదుపాయం, ఇతర పఠన సామాగ్రి అందుబాటులో ఉంచాలని గ్రంధాలయం స్థాపనతో పీర్జాదిగూడలో విద్యార్జనకు, జ్ఞానానికి కొత్త దారులు తెరుచుకుంటాయన్నారు.

## నందికొండలో అమ్మ మాట అంగన్వాడి బాట



**నాగార్జునసాగర్, జూలై 16 (నిఘా న్యూస్):** హిల్ కాలనీ మూడో వార్డులో కౌన్సిలర్ శిరీష నాయక్ సూచన మేరకు సూపర్వైజర్ గౌస్య బేగం ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు గల బడి ఈడు పిల్లల్ని అంగన్వాడి బడిలో చేర్పించాలని, ఇక్కడ అందుబాటులో ఉండే విద్యా పౌష్టికాహారం గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుధా, ఆయా పిచ్చమ్మ,వార్డు సభ్యులు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు రుణమాఫీ అందాలి

### తెలంగాణ రైతు సంఘం డిమాండ్



**ఖమ్మం, జులై 16 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ అమలు కోసం విడుదల చేసిన మార్గ దర్శకాలు ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ప్రయత్నంగా ఉందని వాటిని సవరించి షరతులు ఎత్తివేసి కటాఫ్ తేదీల మధ్య ఉన్న పంట రుణాలన్నీ మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి ఆచరణలోకి వచ్చేసరికి అందరికి రుణమాఫీ చెందకుండా షరతులు విధించడం సమంజసం కాదన్నారు.గత ప్రభుత్వం రుణమాఫీ కొందరికి చేసి కొందరికి ఎగనామం పెట్టడంతో రైకుల ఆగ్రహానికి గురైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. తెలంగాణలో భూమి కలిగి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అందిస్తామని చెబుతూనే కుటుంబాన్ని నిర్ధారించడానికి ఆహార భద్రత కార్డు ప్రమాణికంగా తీసుకుంటామని రైతు రుణ ఖాతా ఆధార్, పానుపుస్తకం ఆధార్, రేషన్ కార్డు ఆధార్ లింక్ ఆధారంగా రుణమాఫీ అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధాన మంత్రి కిసాన్ పథకం మినహాయింపులను పరిగణలోకి తీసుకోవాలని మార్గదర్శకాల్లో చెప్పడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణమాఫీ ఎన్నికల వాగ్దానాన్ని తుంగలో తొక్కడమే అవుతుందన్నారు. ప్రభుత్వం ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు మాత్రమే ఇటువంటి షరతులు పెడుతుందని బాగం విమర్శించారు. కుటుంబం నిర్ధారించుకోవడానికి రేషన్ కార్డు ప్రమాణికం అవసరం లేదని భార్య, భర్తలు, మైనర్ పిల్లలు కుటుంబంగా పరిగణిస్తారని గత రుణమాఫీ సమయంలో ఇదే పద్ధతిని అనుసరించారని ఇప్పుడు అదే పద్ధతిని అనుసరించవచ్చునన్నారు. రేషన్ కార్డు ప్రమాణికమైతే అనేక మందికి రేషన్ కార్డులు లేవని గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ఉన్న కార్డుల్లో కూడా చాలా మందికి వివాహాలు జరిగి వేరే కుటుంబంగా మారారన్నారు. దీని వల్ల అనేక మంది రుణమాఫీకి దూరమవుతారని, పిఎం కిసాన్ మినహాయింపులు పరిగణలోకి తీసుకోవడమంటే రాష్ట్ర ప్రభుత్వానికి రుణమాఫీ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉంటే కొద్దీ మంది రైతు కుటుంబాలకు మాత్రమే సిఎం కిసాన్ అందుతుండన్నారు.

# బోనాల పండుగకు చెక్కుల పంపిణీ



**సికింద్రాబాద్, జూలై 16 (నిఘా న్యూస్):** సీతాఫల్మండి మల్టీ ఫంక్షన్ హాల్లో బోనాల పండుగకు చెక్కుల పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు ఆదం సంతోష్ కుమార్ కు ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే ఈ బోనాల పండుగ హైదరాబాద్, సికింద్రాబాద్లోనే పెద్ద పండుగగా చేసుకునే ఆనవాయితీ ముందు నుంచి ఉందని ఆ పరంపరాన్ని కొనసాగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జిల్లాకు లో ఉన్న మొత్తం మూడు వేల నలభై ఒక్క గుడులకు సంబంధించి పదమూడు కోట్ల ఎనిమిది లక్షల రూపాయలు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా ఈ గుడులకు సాయం చేయడం జరిగిందని ఈ బోనాల పండుగ పెద్ద ఎత్తున జరుపుకోవాలని, ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసాలను, ప్రజల నమ్మకాలను విశ్వసిస్తుందని అదేవిధంగా తెలంగాణ ప్రజలపై ఆ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు సంతోష్ తో పాటు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిలో హవల్దార్ మృతి

### వల్లభరాయుడుపేటలో విషాదం

**శ్రీకాకుళం, జూలై 16 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం వల్లభరాయుడుపేటకి చెందిన ఆర్మీ హవల్దార్ సనపల జగదీశ్వరరావు(40) ఉగ్రదాడిలో మృతిచెందారు. సోమవారం జమ్మూకాశ్మీర్ పరిధిలోని అనంతనాగ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల ఎదురు దాడుల్లో ఆయన ప్రాణాలు కోల్పోయినట్టు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. జగదీశ్వరరావు 2003లో ఆర్మీ జవాన్‌గా విధుల్లో చేరారు.ప్రస్తుతం జమ్మూకాశ్మీర్‌లో హవల్దార్‌గా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా ఉగ్రవాదులను అంతమొందించే క్రమంలో ఎదురు దాడుల్లో మృతి చెందారు. దీంతో తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, నారాయణమ్మ, భార్య సమత, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. దేశసేవలో తరించి విధి నిర్వహణలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడంటూ బోరున విలపించారు. జగదీశ్వరరావుకు భార్య సమతతో పాటు ఇద్దరు కుమార్తెలు మోక్షప్రియ(8), దీక్షిత(6) ఉన్నారు. సమత నందిగాం మండలం దిమిలాడ సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈమె టెక్కలిలో ఉంటూ పిల్లలను చదివిస్తోంది. భర్త మరణవార్త విని ఆమె బోరున విలపిస్తూ టెక్కలి నుంచి వల్లభ రాయుడు పేటకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు,బంధువుల రోదనలు మిన్నంటాయి.గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు. జగదీశ్వరరావు సోదరుడు విఘ్నేశ్వరరావు కూడా ఆర్మీ ఉద్యోగి. జగదీశ్వరరావు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు వచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

# జెడ్సీని కలిసిన కాంగ్రెస్ నేతలు



**శేరిలింగంపల్లి, జూలై 16 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కాంగ్రెస్ మైనారిటీ నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జెడ్సీ చాంబర్ లో కలిసి శాలువాతో సత్కరించి శేరిలింగంపల్లి పరిధిలోని మున్సిపాలిటీల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. నూతనంగా ఇక్కడి బాధ్యతలు తీసుకోవడం పట్ల ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపామన్నారు. జోన్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. జెడ్సీ ఉపేందర్ రెడ్డి స్పందిస్తూ శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జోన్ పరిధిలో ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని జెడ్సీని కలిసిన నేతలు వివరించినట్లు తెలిపారు. ప్రజల సహకారంతో శేరిలింగంపల్లి జోన్ ను అన్ని విధాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్సీ ఉపేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్సీని కలిసిన వారిలో 106వ డివిజన్ అధ్యక్షుడు జహంగీర్, రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అయ్యాజ్ అహ్మద్ ఖాన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ఖాజా అజీమ్యుద్దీన్ అహ్మద్ పాషా తదితరులు ఉన్నారు.

## వీర జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ దువ్వాడ



**శ్రీకాకుళం, జూలై 16 (నిఘా న్యూస్):** ఇటీవల కాలంలో జమ్మూకాశ్మీర్లోని దోడా జిల్లాలో ఉగ్రవాదులు,భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల ఘటనలో శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం వల్లభరాయుడు పేట గ్రామానికి చెందిన సైనికుడు సనపల జగదీశ్వరరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంటు వైఎస్ఆర్సీపీ ఇంచార్జీ పేరాడ తిలక్ అన్నారు. దేశం కోసం, దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన జగదీశ్వరరావుకు దేశ ప్రజలంతా ఎప్పటికీ రుణపడి ఉంటారని, దేశ ప్రజల రక్షణ కోసం అను నిత్యం పనిచేస్తూ మరణించిన వీర జవాను సనపల.జగదీశ్వరరావు కుటుంబానికి మంగళవారం కలిసి కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో నందిగాం ఎంపీపీ సభ్యులు నడుపూరి. శ్రీరామ్మూర్తి, నందిగాం మండలం వైయస్ఆర్ సిపి పార్టీ అధ్యక్షులు తమిరి. ఫాల్గుణ రావు, జేసీయస్ కన్వీనర్ జడ్యాడ. జయరాం, వల్లభరాయుడుపాడు సర్పంచ్ మల్ల. సీతారాం, కవిటి. యర్రన్న, చిన్ని. జోగారావు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



**వేములవాడ, జులై 16 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు పత్రి నగేష్, మిర్యాల రాజు ఆధ్వర్యంలో ఇంచార్జి ఏ జి పి గా పొత్తూరి అనిల్ కుమార్, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుడిసె సదానందం ఎన్నికైన సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బట్టు రాం చంద్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా కో ఆర్డినేటర్ మ్యాకల మునిందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ జీ పి ఇంచార్జిగా అనిల్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన గుడిసె సదానందంకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో వారు మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేందర్,జిల్లా కోశాధికారి అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం



**ఖమ్మం, జులై 16 (నిఘా న్యూస్):** త్యాగానికి ప్రతీక మొహర్రం అని ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. మొహర్రం పండుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానానికి మొహర్రం ప్రతీకగా నిలిచిందంటూ ఆయన పేర్కొన్నారు. మానవజాతిలో త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే ఈ వేడుకకు నిజమైన అర్థమని అన్నారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని నామ తెలిపారు.

## పేద కుటుంబానికి తోపుడు బండి అందజేత



**నాచారం, జూలై 16 (నిఘా న్యూస్):** ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న ప్రహరీ గోడ కూలిపోవడంతో గోడ పక్కనే సుమారు 12 సంవత్సరాల నుండి తోపుడు బండి పెట్టుకుని పూలు అమ్ముతున్న వి ఎస్ టి కాలనీకి చెందిన సుజాత తోపుడు బండిపై గోడ కూలి పడడంతో పూర్తిగా పనికి రాకుండా పోయింది. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత మహిళతో మాట్లాడటం జరిగింది. వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని వారికి ఒక కొత్త తోపుడు బండి కొనిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ ప్రకారం తోపుడు బండి కొనివ్వడం జరిగింది. దీనికి సంతోషించిన బాధితులు కార్పొరేటర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, భూపాల్ రెడ్డి, రామకృష్ణ, గద్ద యుగంధర్, రామచందర్, దానం, కుమార్, రాజేష్ ,చిన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన




**ఉప్పల్, జూలై 16 (నిఘా న్యూస్):** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఉప్పల్ సర్కిల్ లోని చిల్కానగర్, హబ్సిగూడ, ఉప్పల్, రామంతపూర్ డివిజన్ల లలో ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. చిల్కానగర్ డివిజన్ చిల్కానగర్ కమ్యూనిటీ హాల్, హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్-8, మోర్ సూపర్ మార్కెట్, జె.ఎస్.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్, రామంతపూర్ డివిజన్ ఇందిరానగర్ జెండా కూడలిలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ డిసీజెస్ ముఖ్యంగా మలేరియా డెంగ్యూ మెదడువాపు ఇతర వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు అభివృద్ధి చెందకుండా దోమకాటుకు గురి కాకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి బస్తీ వాసులకు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమాలలో శానిటేషన్ విభాగానికి చెందిన డిప్యూటీ ఇంజనీర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చందన, డిపిఓ ఉమాదేవి, ఏఈ.ఎంటమాలజీ నరేష్ రెడ్డి శానిటరీ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి సుదర్శన్, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీధర్ రెడ్డి ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.



చిలుకా నగర్ కార్పొరేటర్ గీత దంపతులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ను వారి నివాసంలో మంగళవారం కలిశారు. కేటీఆర్ ని కలిసిన వారిలో ముద్దం శ్రీనివాస్ యాదవ్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

*-చిలుకా నగర్, జూలై 16 (నిఘా న్యూస్):*

## ఘనంగా వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు



**చిలుకానగర్, జూలై 16 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ లో గల రాఘవేంద్ర నగర్ కాలనీ శ్రీ విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో శ్రీ వారాహి దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నవచండీయాగం, పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బిజెపి నాయకులు కంచర్ల భరత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏం సతీష్ కుమార్, రామరాజు యాదవ్, గోపు సదానంద్, రాజేష్, కృష్ణ నాయక్, అజయ్ గుప్తా, రాజు, ఆలయ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, చుక్క రెడ్డి, రాజేశం, జాజుల నాగేష్ భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


## ఫ్లైఓవర్ పిల్లర్ల వద్ద కుంగిన రోడ్డు



**ఉప్పల్, జూలై 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ లో నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ల వద్ద రోడ్డు కుంగిపోయింది. ఉప్పల్ లోని హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న ఉప్పల్ –నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ల వద్ద వర్షానికి రోడ్డు కుంగడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. కారు రోడ్డుపై వెళ్తుండగా అకస్మాత్తుగా రోడ్డు కుంగిపోవడంతో గుంతలో వాహనం దిగబడింది. ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకొని గుంతలో నుంచి కారును బయటకు తీశారు. గుంత చుట్టుపక్కల సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. జిహెచ్ఎంసి ప్రాజెక్టు విభాగం ఈ. ఈ రోహిణి, డి. ఈ.ఈ రవీందర్ సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ బ్యాక్ ఫిలింగ్ మట్టి సరిగ్గా కూర్చోకపోవడం వల్ల రోడ్డు కృంగినదని అన్నారు. అన్ని పిల్లర్ల వద్ద మొరం మట్టి పోసి మరోసారి ఏ ఒక్క పిల్లరు కుంగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కారిడార్ పనులు జరుగుతున్న సమయంలో పర్యవేక్షణ లేకపోవడం వల్లే రోడ్డు కుంగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఏసియన్ థియేటర్ ఎదురు రోడ్డులో ఇదే తరహాలో పెద్ద గుంత ఏర్పడినప్పుడు ఆంజనేయులు అప్రమత్తమై గుంతను పూడ్చి వేయించారు.

## రోడ్డు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసిన కొత్తగూడెం గ్రామస్థులు



**సూర్యాపేట, జులై 16 (నిఘా న్యూస్):** అనంతగిరి రైతులు పొలాలకు వెళ్లే రోడ్డును అక్రమంగా ఆక్రమించి, ఫెన్సింగ్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలం, కొత్తగూడెం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు తమ సంతకలతో కూడిన వినతి పత్రమును మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ కి అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొత్తగూడెం గ్రామం నుండి కట్టుకసారం, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్,రైతుల పొలాలకు వెళ్లే రోడ్డు గత పూర్వీకుల నుండి ఉన్నదని అట్టి రోడ్డును గ్రామానికి చెందిన చేకూరి ప్రసాద్, చేకూరి కోటయ్య ఇద్దరు కలిసి రోడ్డున అక్రమంగా కలుపుకొని సిమెంట్ మోగరాలను పాతి ఫెన్సింగ్ వేశారని, అట్టి రోడ్డు పెన్షన్లు తొలగించి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి



**విశాఖపట్నం, జూలై 16 (నిఘా న్యూస్):** ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నిచోట్ల ఆటోమేటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కంపెనీల యాజమాన్యాలను విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ఆదేశించారు. ట్రేడ్ మీటింగ్ హాల్లో మంగళవారం వివిధ విభాగాల అధికారులతో జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు.

# శ్రీ మధుసూధన సాయి ట్రస్టు సేవలు అభినందనీయం





**సిద్దిపేట, జూలై 16 (నిఘా న్యూస్):** సమాజానికి సద్గురు శ్రీ మధుసూధన సాయి ట్రస్టు అందిస్తున్న సేవలు అమోఘమని ప్రముఖ సినీ హీరో సుమన్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక గ్రామ పంచాయితీ పరిధిలో గత ఐదు సంవత్సరాలు క్రితం శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం ట్రస్టు ద్వారా నిర్మించిన మహిళా కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వన మహోత్సవానికి ముందు సత్యసాయి ప్రశాంతి నికేతనం ట్రస్టు సిబ్బంది, కళాశాల చైర్పర్సన్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు ఘన, సినీ నటుడు హీరో సుమన్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా వన మహోత్సవ కార్యక్రమానికి ముందు విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చేపట్టి అలరింపజేశారు. భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో ఉన్న సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు పతనమవుతున్న తరుణంలో విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను ఉచితంగా అందించి, ఉన్నత విలువలను కాపాడుతూ భవిష్యత్ తరానికి అలవర్చే విధంగా సద్గురు శ్రీ మధుసూదనా సాయి ట్రస్టు అందిస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఆధునిక యుగంలో సనాతన ధర్మం కోసం, విలువల కోసం మధుసూదనా సాయి వారు చేస్తున్న కృషి ఎంతైనా అభినందనీయం అని అన్నారు. సమాజానికి సేవ చేయాలనే భావన ప్రతి ఒక్కరిలో రావాలని సనాతన ధర్మం కోసం కృషి చేయాలని కోరుతూ ఇలా అన్నాడు , భగవంతుడు ఎక్కడో లేడు అని, మనిషి రూపంలోనే ఉన్నారని అన్నారు. తెలంగాణలో ఐదు సంవత్సరాల క్రితం మహిళ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం, నేడు అది యూనివర్సిటీ స్థాయికి ఎదగడం ఎంతైనా గొప్ప విషయమని అభివర్ణించారు. విద్యార్థినులకు ఉచితంగా చదువుతోపాటు, వసతి ఏర్పాటు చేయడం ఆర్థికంగా వారు నిలదొక్కుకునే విధంగా చేస్తున్న ప్రయత్నం ఎంతైనా అభినందనీయం అని అన్నారు. సమాజ హితం కోసం పాటుపడుతున్న ఇలాంటి సంస్థలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సంస్థలకు చేయూతనివ్వాలని అన్నారు. సద్గురు శ్రీ మధుసూదనా సాయి వారి నిర్వహణలో, వారి ఆశీస్సులతో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఇరవై ఎనమిది క్యాంపస్ లను ఏర్పాటు చేసి , ఆరు వేల మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడమే కాకుండా, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత మెడికల్ కళాశాలను నిర్వహించడం ఒక్క సద్గురు మధుసూదన సాయి ట్రస్టుకే చెల్లిందన్నారు. అనంతరం ఎమ్మెస్సీ మేథమిటెక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన దివ్యభారతిని సుమన్ కళాశాల చైర్పర్సన్ పూర్ణిమ శంకర్, కార్యదర్శి శంకర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ సునయన, డిప్యూటీ చైర్ పర్సన్ లు రేష్మ కుందర్, మానస, అధ్యాపక సిబ్బంది, ఇంటన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పరీక్షకు మరో పరీక్షకు మధ్య నెల రోజుల వ్యవధి ఉండాలి



**మోత్కూరు, జూలై 16 (నిఘా న్యూస్):** న్యాయమైన నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించి గ్రూపు పరీక్షల తేదీలలో మార్పు చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ నెల 18 నుండి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి వెంటనే 7,8, తేదీలలో గ్రూపు పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వ నిర్ణయంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ రెండు పరీక్షల సిలబస్ వేర్వేరు గా ఉంటుందని, గ్రూపు పరీక్షలు రాయదలచుకున్న అభ్యర్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నందున ఈ రెండు పరీక్షల మధ్య కనీసం నెల రోజుల వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరడం న్యాయమేనని అన్నారు. అభ్యర్థుల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీ పోస్ట్ లు భర్తీచేస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ఎన్నికల ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. పాఠశాలల్లో పెద్ద సంఖ్యలో ఖాళీ పోస్టులు ఉండటం వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందని, ఇప్పటికే విద్య సంవత్సరం ప్రారంభమైనందున ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. న్యాయమైన వారి డిమాండ్లపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై పోరాడుతున్న నిరుద్యోగుల డీఎస్సీ - గ్రూప్ పరీక్షలకు ఒక్క రోజే వ్యవధి ఉన్నందున ప్రభుత్వం పునరాలోచన చేసి, గ్రూపు పరీక్షలకు తేదీని మార్చాలని కోరారు.

### అధికారుల నిర్లక్ష్యం...

# హైదరాబాద్ వాసులకు భూముల అప్పగింత



### పెబ్బేరులో ప్లాట్ల బాధితుల ఆందోళన

### తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

**పెబ్బేరు, జూలై 16 (నిఘా న్యూస్):** ఎలాంటి విచారణ జరపకుండా హైదారాబాద్ వాసులకు అదికారులు మా భూములు అప్ప జెప్పడంపై పెబ్బేరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తీవ్ర నిరసన తెలిపారు. ఇంప్లిమెంటేషన్ ఆపాలని కోరుతూ,మాకు అన్యాయం జరగకుండా ప్లాట్ లు, భూములు మాకే దక్కాలని తహసిల్దార్ లక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని 458 సర్వే నెంబర్ లో గత 15 సంవత్సరాల క్రితం కొందరు వ్యాపారులు ప్లాట్ లు వేశారు. అందులో పెబ్బేరు స్థానికులు సుమారుగా కనకదుర్గ వెంచర్, శ్రీనివాస వెంచర్ లలో 450 మంది ప్లాట్ల యజమానులు ఉన్నారు. కానీ హైద్రాబాద్ కు చెందిన ముగ్గురు ముస్లిం కబ్జా దారులు ఈ 458 నెంబర్ తో పాటు ఇదే రెవెన్యూ పరిధిలో 545,555 సర్వే నెంబర్ లను కలుపుకొని మొత్తం 13 ఎకరాల 39 గుంటలు మాఫీ ఇనాం అని వనపర్తి ఆర్డీఓకి అప్పీల్ వేశారు. ఇట్టి విషయంలో వనపర్తి ఆర్డీఓ చుట్టూ ప్రక్కల రైతులతో గాని,ప్లాట్ యజమానులతో గాని సమగ్ర విచారణ చేయకుండా తూతూ మంత్రంగా హియరింగ్ జరిపి హైదరాబాద్ వాసులకు ఇట్టి భూమి చెందేవిదంగా ఆక్యూపేన్సీ రైట్ సర్టిఫికెట్ ఇంప్లిమెంటేషన్ కొరకు స్థానిక తహసిల్దార్ కు పంపించారు. విషయం తెలుసుకున్న ప్లాట్ ల యజమానులు, రైతులు విచారణ జరపకుండా వేరే వారికి మా భూములు అప్ప జెప్పడంపై తీవ్ర నిరసన తెలుపుతూ, ఇంప్లిమెంటేషన్ ఆపాలని కోరుతూ,మాకు అన్యాయం జరగకుండా మా ప్లాట్ లు మరియు భూములు మాకే దక్కాలని సుమారు 50 మంది పెబ్బేరు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.కిరణ్ కుమార్ గౌడ్, పరుశరాముడు, మైబు, శివారెడ్డి, ఎల్లస్వామి, వెంకటేష్, నాగేశ్వర్ రెడ్డి, నిజాముద్దీన్, సర్వేష్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

### జిల్లా మలేరియా నివారణ వైద్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్



**వికారాబాద్, జూలై 16 (నిఘా న్యూస్):** వర్షాకాలం కొనసాగుతుంది . కావున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ప్రజలకు సూచించారు. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని కొండేడి వాడలో కొడంగల్ సబ్ యూనిట్ అధికారి పకీరప్ప, వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, దోమల నివారణను అనుసరించి ప్రజలకు అవగాహన కల్పిస్తుండగా తనిఖీలో భాగంగా జిల్లా మలేరియా నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి, వారు సైతం దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు కుట్టడం వలన మనిషికి అనేక రోగాలు సంభవిస్తాయని వివరించారు. మలేరియా, డెంగ్యూ, బోదకాలు వ్యాధి, చికెన్ గున్యా తదితర వ్యాధులు సంక్రమిస్తాయని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరు దోమల నివారణలో భాగంగా పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి పాటించాలని సూచించారు. ఇంటి చుట్టూ గుంతల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని వెల్లడించారు. అదేవిధంగా వంట పాత్రలపై ఎప్పటికీ మూత మూసి ఉంచాలని, వంట పాత్రల పై దోమలు ఈగలు వాలకుండా చూసుకోవడం ఉత్తమం అని పునరుద్ఘాటించారు. దోమ కాటు వలనే రోగాలు సంక్రమిస్తాయనే విషయాన్ని ప్రజలు విస్మరించకూడదని గుర్తు చేశారు. దోమల నివారణ తోనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని హితబోధ చేశారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఉన్న ఒకరిని పరిశీలించి తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీమల్ రామ్ నాయక్, ఎం.ఎల్. హెచ్. పి.అమృత, ఆరోగ్య కార్యకర్త మధుసూదన్ రెడ్డి, చంద్రకళ, ఆశా కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యం

### మొక్కలు నాటిన ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు, జులై 16 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో మొక్కలు నాటిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పర్యవేక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంటుందని అన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందనారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి ఆ మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, డిప్యూటీ తాసిల్దార్ ఎం.సత్యనారాయణ, ఎంపీఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి గిరిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి ఫారెస్ట్ అధికారులు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, సీసీ రోడ్లు వేయాలని వినతి



**బాలాపూర్, జూలై 16 (నిఘా న్యూస్):** తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేయాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మారుతి నగర్ కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ తమ కాలనీలో 11 వీధులు ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, సెప్టిక్ ట్యాంకులు నిండి రోడ్లపై మురుగునీరు పారడంతో దోమలు, ఈగలతో వ్యాధులు ప్రభలే ఆస్కారం ఉందని, వెంటనే డ్రైనేజీ, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలని కోరినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిలకు శిక్షణ

### రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**శేరిలింగంపల్లి, జూలై 16 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపి లకు శిక్షణ ఇచ్చి ట్రైనింగ్ పొందినట్లు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఒక జీవోను తయారు చేయమని అధికారులకు సూచించడం హర్షించదగ్గ విషయమని 40 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో జిల్లాలలో ఆర్.ఎం.పి, పిఎంపి లు పనిచేస్తున్నామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్టిఫికెట్లు ఇస్తానని జీవో తెచ్చి మరణించడం జరిగిందని తర్వాత రేవంత్ రెడ్డి మాకు ఈ అవకాశం కల్పిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీపీ ఎంపీల 40 సంవత్సరాల కల నెరవేరుస్తున్నందుకు అందరి తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఆర్.ఎం.పి, పి.ఎం.పి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రమేష్ తెలిపారు.

## పాస్ బుక్ మాత్రమే రుణమాఫీకి ప్రామాణికం కావాలి

### అడ్డగూడూరు బిజెపి అధ్యక్షులు ననుబోతు సైదులు



**అడ్డగూడూరు, జులై 16 (నిఘా న్యూస్):** రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని, ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అడ్డగూడూరు. బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు జారీ చేయకుండా ప్రభుత్వం జాప్యం చేయడంలో చాలామంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతున్నారన్నారు. రుణమాఫీకి పాసుబుక్ మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల ఇమ్మానియేల్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగు బీరుమల్లు, ఓబీసీ మండల అధ్యక్షుడు మరాటి కుమారస్వామి ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ లింగాల నరసింహ దేశపోయిన నాగరాజు కేశ గణేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**శ్రీకాళహస్తి పట్టణంలో సూపర్ బజార్ వద్ద ద్విచక్రాల వాహనాలు మీద తనిఖీలు నిర్వహించిన ఎస్సై అరుణ ద్విచక్ర వాహనాలు తనిఖీ చేస్తూ లైసెన్స్ హెల్మెట్ తప్పనిసరిగా వాహనదారులకు ఉండాలని కోరారు.**

*–శ్రీకాళహస్తి, జూలై 16 (నిఘా న్యూస్):*



రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు శంకరయ్య, మురళి రాజ్ పాల్, సురేష్, జ్యోతి రావు పూలే సంఘం సభ్యులు జగదీష్, నరసింహ, దుర్గయ్య, సత్తయ్య, లక్ష్మణ్, సురేష్,పూనం మల్లేష్, తులసి బాబా పాల్గొన్నారు.

*-హైదరాబాద్, జూలై 16 (నిఘా న్యూస్):*

## హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ




**భీమిలి, జూలై 16 (నిఘా న్యూస్):** మండల్ లీగల్ సర్వీస్ బార్ అసోసియేషన్ కమిటి ఆధ్వర్యంలో హెల్మెట్ ప్రాముఖ్యత రక్షణకై మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నూకాలమ్మ గుడి వద్ద నుండి గంటస్తంభం బస్టాండ్ మీదుగా 15వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు వరకు విద్యార్థులు న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన




**తూప్రాన్, జూలై 16 (నిఘా న్యూస్):** తూప్రాన్ పట్టణ పరిధిలో టోల్ ప్లాజా సమీపంలో తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందాలకు సమావేశ పరిచి డ్రగ్స్ గంజాయి వంటి మత్తు వ్యసనాలపై యువత తల్లి తండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కౌన్సిలింగ్ ప్రోగ్రాం ఏర్పాటుచేసి, యువత డ్రగ్స్ కు గురికాకుండా దానిని మనకు మనముగా నిలువరించడం ఎలాగో తగిన సూచనలు, మెలుకవలను వివరించిన స్థానిక తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి. ఈమధ్య యుక్త వయసులోని స్కూల్, కాలేజీలో విద్యార్థి యువత డ్రగ్స్ మహమ్మారి ఇది బారిన పడకుండా, వారి కెరీర్ పై దృష్టి పెట్టాల్సిందని సూచించారు. అలాగే పిల్లలకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్గించారు. గత ఆరు నెలల క్రితం మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సందర్శించిన తరువాత వి ఎస్ టి, ఐ టి సి వంటి కంపనీల సిఎస్ఆర్ ఫండ్స్ సహాయంతో పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను, తద్వారా పిల్లల్లో వ్యక్తమైన సంతోషకర వాతావరణాన్ని ఆర్డీవో పరిశీలించి సంతోషం వ్యక్తపరిచారు.

## తాగునీటి నల్లాల్లో మురికి నీరు



**శ్రీకాళహస్తి, జూలై 16 (నిఘా న్యూస్):** శ్రీకాళహ స్తిపట్టణంలోని మున్సిపాలిటీ వాటర్ పైప్ లైన్ దర్గామిట్ట, బాలాజీ లైన్ దగ్గర లీకేజీ కావడంతో డ్రైనేజీ వాటర్ పైపులైన్ లోకి చేరి నల్లాల్లో మురికి మురికి నీరు వస్తుంది. ఈ వ్యవహారాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మత్తులు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే చొరవతో శరవేగంగా పనులు ప్రారంభించి మరమ్మతులు పూర్తిచేసిన మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు 32 వ వార్డు టిడిపి ఇంచార్జ్ పోలూరు శ్రీనివాసులు రెడ్డి మధు రెడ్డి యశ్వంత్ మునిరాజు యాదవ్ షాబుద్దీన్ ఐ టిడిపి రేవంత్ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డలో బడి బాట ర్యాలీ



**కూకట్ పల్లి, జూలై 16 (నిఘా న్యూస్):** బాలానగర్ మండలం, కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్, ఎర్రగడ్డ సెక్టార్ పరిధిలోని ఇందిరా గాంధీ బల్కంపేట్ అంగన్ వాడి కేంద్రాల పరిధిలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరి పేర్లు అంగన్ వాడి కేంద్రాలలో నమోదు చేయాలని అంతేగాక ఖచ్చితంగా అంగన్ వాడికి పంపించాలని పేర్కొనడం జరిగింది. పిల్లలకి మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని అందించడంతో పాటు, ప్రి స్కూల్ సిలబస్ బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ పురం, బల్కంపేట్ అంగన్ వాడి టీచర్స్ పిల్లలు, స్థానికులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

### మోత్కూరు బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య

**మోత్కూర్, జులై 16 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల ముందు వాగ్దానం చేసినట్టుగా ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేయాలని మోత్కూరు బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర రోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ రైతు రుణమాఫీకి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని రెండు లక్షల కంటే ఎక్కువ అప్పు ఉన్న రైతులకు కూడా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని, వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చేకూరు మల్లేశం,ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్,కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు నల్ల మాసిరెడ్డి,ఓబిసి మోర్చా పట్టణ



అధ్యక్షులు ఎడ్ల రాము, బూతు అధ్యక్షులు జింకల దశరథ,నిలిగొండ మత్స్యగిరి, పురుగుల కృష్ణ నాయకులు అన్నెపు సత్యనారాయణ,పురుగుల చిన్నకృష్ణ, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార నియమావళితో రోగాలు దూరం

**అమీర్ పేట, జూలై 16 (నిఘా న్యూస్):** పరిశు భ్రతతోనే ఆరోగ్యం అనే విషయాన్ని ప్రజలు విస్మరించకూడదని డాక్టర్ స్వప్న వెల్లడించారు. అమీర్ పేట్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వప్న మహిళా ఆరోగ్య క్లినిక్ నిర్వహించి, మహిళా ఆరోగ్య క్లినిక్ కు వచ్చిన మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను అనుసరించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత పరిశు భ్రత తో పాటు పరిసరాల పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, డాక్టర్లు సూచించిన ఆరోగ్య నియమావళి పాటిస్తే రోగాలు దరి చేరవని ప్రజలకు భరోసా కల్పించారు. పోషక విలువలు కలిగిన ఆహారం భుజించాలని పేర్కొన్నారు. బయటి ఆహారాన్ని నిషేధించడం



ఉత్తమమని సూచించారు. పోషక విలువలు కలిగిన ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. దోమ కాటు వలననే అనేక రోగాలు సంక్రమిస్తాయని, దోమలు పుట్టకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్వాడి టీచర్లతో, వివిధ పాఠశాల ఉపాధ్యాయులతో ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు. డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు తీసుకుంటే, ప్రాథమిక వైద్యంతోనే వ్యాధి నయమవుతుందని విశ్వాసం కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమావళిని పాటించడం అలవాటుగా చేసుకుంటే, రోగాలు దరి చేరవని స్పష్టంగా వివరించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన అడ్లూరి



**ధర్మపురి, జూలై 16 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ధర్మారం మండలానికి చెందిన అర్హులైన 64 మంది లబ్ధదారులకు 64,07,424 లక్షల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడ్లురి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో చెక్కులు అందుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమ పథకాలు అన్ని ఆపివేస్తారని ప్రతి పక్షాలు ఎంత దుష్ప్రచారం చేసిన రాష్ట్ర ప్రజానీకం మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందనీ,ప్రజల నమ్మకం కోల్పోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే విధంగా ముందుకు సాగుతుందని,ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తమని, ఈ విడుతలో చెక్కులు రాని వారు ఎటువంటి బాధపడాల్సిన అవసరం లేదని, మరో విడతలో వచ్చేల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, డైరెక్టర్ లు కాంపెల్లి రాజేశం, గంధం మహిపాల్, మండల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో 13 కిలోల గంజాయి స్వాధీనం



**ఉప్పల్, జూలై 16 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి డిపి ఈ ఓ సూచనల మేరకు మల్కాజిగిరి ఏ ఈ ఎస్ పర్యవేక్షణలో మంగళవారం అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇరువురిని ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 13. 116 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్ ఎక్సేంజ్ ఇన్స్పెక్టర్ ఓంకార్ తెలిపిన వివరాల ప్రకారం. ఉప్పల్ సిబ్బందితో కలిసి ఒరిస్సా బార్డర్లో నుంచి అక్రమంగా తీసుక వచ్చి హైదారాబాద్ ఉప్పల్, నాచారం, మల్లాపూర్ లలో అమ్మకానికి తీసుక వస్తున్న గంజాయిని ఉప్పల్ మాల బస్తి, భరత్ నగర్ లో గంజాయిని అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులని పట్టుకున్నారు. ఉప్పల్ నివసించే మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, ఉప్పల్ ధర్మపురి కాలనీలో నివసించే ఏ.శంకర్ నివాసాలలో తనిఖీ చేయగా 13.116 కేజీల గంజాయి, మొబైల్ ఫోన్, బైక్ వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కేసు సేదించిన వారిలో బి.ముకుంద రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పి.నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాళాలతో దర్శనమిస్తున్న రైతు వేదిక

### అధికారులు ఉండరు సిబ్బంది కనిపించరు

**పెబ్బేరు, జూలై 16 (నిఘా న్యూస్):** వ్యవసాయానికి సంబంధించిన పథకాలతో పాటు సాగుపై అన్నదాతలకు మరింత అవగాహన కల్పించేందుకు వీలుగా ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వేదికలను రాష్ట్ర వ్యాప్తంగా 2020-2021 సంవత్సరంలో నిర్మించింది. అలాగే సమాచారాన్ని చేరవేయడం, రైతులంతా ఒకచోట సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు రైతు వేదికలను నిర్మించారు. దీనికి ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టరు చొప్పున,రైతు వేదికలను నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.



పలు రైతు వేదికలు అన్నదాతలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చడం లేదు, లక్ష్యం నెరవేరడం లేదు.రంగాపురం గ్రామంలో సమస్యలు, రైతు వేదికల్లో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు లేవు. రైతు వేదిక చుట్టూ పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుంది. రైతు వేదికల్లో భూసార పరీక్షలు చేపట్టాల్సి ఉన్నా ఇప్పటివరకు ఒక్క పరీక్ష చేపట్టిన దాఖలాలు లేవు. రైతు వేదికకు సంబంధించిన అధికారి అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు అక్కడికి వెళ్లి సమావేశాలు నిర్వహించుకునేందుకు ఆసక్తి కనబరచడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. దీంతో రంగాపురం గ్రామంలో రైతు వేదిక ఎప్పుడు తాళాలు వేసి దర్శనమిస్తుందనే చెప్పొచ్చు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అన్నా చెల్లెలు



**పెబ్బేరు, జూలై 16 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ కమిటీ హాల్లో జరిగిన తైక్వాండో జిల్లా స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన అన్నా చెల్లెలు బాలుర విభాగంలో బుద్ధారం లోకనాథ్, బాలికల విభాగంలో బుద్ధారం యశస్వి ఎంపికయ్యారు. అలాగే ఈనెల 19, 20, 21 తేదీలలో మంచిర్యాల జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభను కనబరిచి వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సొంత శివలీల బ్లాక్ బెల్ట్ బిఎంఆర్ కె తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ బుద్ధారం మురహరి, మాస్టర్ బుద్ధారం రవికుమార్ విద్యార్థులను అభినందించారు.

## కసిరెడ్డి కళాశాలకు అటానమస్ స్టేటస్



**అబ్దుల్లాపూర్ మెట్, జులై 16 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ రీసెర్చ్ కళాశాలకు అటానమస్ స్టేటస్ ను 10 సంవత్సరాలకు యు జి సి ప్రకటించిందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ స్టేటస్ 2024 -25 నుండి 2033-34 వరకు బీటెక్, ఎంటెక్ , ఎంబీఏ కోర్సులకు వర్తిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యాజమాన్యం చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే కల్వకుర్తి మరియు ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర కుమార్, డైరెక్టర్ కసిరెడ్డి రగ్గోతమరెడ్డి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓడి లు డాక్టర్ సతీష్ రెడ్డి, డాక్టర్ జయదేవ్ రెడ్డి, మాధవరెడ్డి, డాక్టర్ అశోక్ కుమార్, సురేందర్ రావు, శివశంకర్, భీమా, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా మెహందీ వేడుకలు



**రామడుగు, జూలై 16 (నిఘా న్యూస్):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకు ని రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని ఆల్ఫోర్స్ పాఠశాల లో మంగళవారం తొలి ఏకాదశి వేడుకలతో పాటు మెహేంది వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతులకు గోరింటాకు మెహంది వివిధ రకాల అలంకారాలతో అందంగా చిత్రించుకున్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం వాతావరణంలో వచ్చే మార్పుల వలన ఎలాంటి వ్యాధులకు గురికాకుండా గోరింటాకు ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**మధిర, జులై 16 (నిఘా న్యూస్):** మండల పరిధి సిద్దినేని గూడెం(మర్లపాడు) గ్రామంలో మంగళవారం వేల్పుల పవన్ కళ్యాణ్ బ్యుల రిసెప్షన్ వేడుక జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చావా వేణు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళ పార్టీ బాబురావు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పవన్ కళ్యాణ్ బ్యుల వివాహం జులై 15న సోమవారం మండల పరిధి చిలుకూరు గ్రామములో అదే గ్రామానికి చెందిన చాపలమడుగు సత్యానందం కల్యాణి ప్రధమ కుమార్తె బ్యులాని సిద్దినేనిగూడెం (మర్లపాడు) గ్రామానికి చెందిన వేల్పుల పుల్లయ్య జ్యోతిల కనిష్ట కుమారుడు పవన్ కళ్యాణ్ తో చిలుకూరు వివాహం జరిగింది.

## శంబీపూర్ రాజును కలిసిన బిఆర్ఎస్ నేతలు



**మేడ్చల్, జులై 16 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం కలిశారు. శంబీపూర్ లోని తన క్యాంప్ ఆఫీస్ లో మేడ్చల్ నాయకులు శంబీపూర్ రాజును కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లా తో పాటు మేడ్చల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల గురించి మేడ్చల్ నాయకులను శంబీపూర్ రాజు అడిగి తెలుసుకున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని స్వార్ధపరులు ఎవరు వీడినా నిజమైన నాయకులు మాత్రం బిఆర్ఎస్ ను వీడరని చెప్పారన్నారు. పార్టీని ఎ?రు వీడినా నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిసేలా చేయాలని సూచించారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ముమ్ముందు మంచిరోజులు వస్తాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో అమ్మ మాట అంగన్వాడీ బాట



**మోత్కూరు, జులై 16 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ వారి సూచనల మేరకు మంగళవారం అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని మోత్కూరు మండలంలోని పొడిచేడు, పనక బండ, పాలడుగు గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ మంగమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారం, ప్రోటీన్స్, ఆకు కూరలు, పప్పు దినుసులు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్ర పరిధిలోని తల్లులకు తమ యొక్క చిన్నారులను అంగన్వాడీ లో నమోదు చేయండి వారి భవిష్యత్తుకి పునాది వేయండి అని ర్యాలీ చేపట్టి విన్నవించనైనది. అనంతరం అక్షర అభ్యాసం, కొత్త గర్భిణీ స్త్రీలు పేర్లు నమోదు చేయించారు. ఈ కార్యక్రమాలలో పల్లె డా.దివ్యా, ఎ.ఎన్.ఎమ్.రజిత, అంగన్వాడీ టీచర్ కళమ్మ, లలిత, పోన్నెబోయిన రేణుక, టీచర్ బద్ధం విజయలక్ష్మి, అంగన్వాడీ ఆయాలు కొంపెల్లి నాగమ్మ, మల్లమ్మ, పద్మ,మహిళలు నర్రె స్వప్న,బత్తిని సంద్య, సింధు, స్వప్న, రేణుక, గర్భిణిలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం బందోబస్తుపై సూచనలు



**నారాయణపేట, జులై 16 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్రంలోనిలోని రైతు వేదికలో బందోబస్తుకు వచ్చిన పోలీసులకు సిఐ చంద్ర శేఖర్, ఎస్ఐ ఎండి నవీద్ భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఉట్కూర్ టౌన్ లో బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని బందోబస్తు ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది సంయమనం పాటించాలని, ఎవరికి ఎక్కడ కేటాయించిన స్థలంలో వారు విధులు నిర్వర్తించాలని సూచించారు. పిర్ల చావడి, మజీద్ ల దగ్గర, ప్రధాన చౌరస్తాలో పోలీస్ పికెట్స్, పీర్ల ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ డైవర్షన్, మొబైల్ పెట్రోలింగ్, ఫుట్ పెట్రోలింగ్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున దొంగతనాలు జరగకుండా, ఆకతాయి నుండి మహిళల రక్షణ గురించి మఫ్టిలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలంతా కుల మతాల కతీతంగా ఉత్సాహంగా పండుగ జరుపుకోవాలని, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి సత్యనారాయణ, ఉట్కూరు ఇన్చార్జ్ ఎస్సై ఎండి నవీద్, మాగనూరు ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్, పోలీసు సిబంది తది తరులు పాల్గొన్నారు.

## వంట చేయడానికి దరఖాస్తుల ఆహ్వానం

**ముస్తాబాద్, జులై 16 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వంట మనిషి పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి భూక్యా బాన్నాజి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు ఏడవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండి 18 సంవత్సరాలు పైబడి 45 సంవత్సరాల లోపు మహిళలు అర్హులని తెలిపారు. ముస్తాబాద్ మండలానికి చెందిన వారై ఉండాలని ఎంఈఓ పేర్కొన్నారు. అభ్యర్థులు ఈనెల 19వ తేదీ సాయంత్రం లోగా ముస్తాబాద్ లోని కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారికి విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ ఆధార్ కార్డుతో జతపరిచి ఇవ్వాలని తెలిపారు.

# ప్రధాన రహదారుల వెంట వర్షపు నీరు

- ఏ వీధిలో చూసినా పిచ్చి మొక్కలతో డ్రైనేజీలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న తల్లాడ అధికారులు





**తల్లాడ, జులై 16 (నిఘా న్యూస్):** వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ప్రజలకు ప్రభుత్వ పథకాలను, వారి సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు తూతూమంత్రంగా విధులు నిర్వహిస్తూ కార్యాలయ గదులకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వాలు గ్రామాల్లో మెరుగైన వాతావరణ, పరిశుభ్రత కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పారిశుద్ధ్య పరిశుభ్రత కోసం ప్రత్యేక ట్రాక్టర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, మిగతా వర్కర్లు ఉన్నప్పటికీ గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది. వర్షాలు కురుస్తుండటంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచి దోమలు, ఈగలు స్వైర వ్యవహారం చేస్తున్నాయి. ఇటువల్ల ప్రజలు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన సంఘటనలో అనేకు ఉన్నాయి. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాల్సిన అధికారులు వారి కార్యాలయాలకే పరిమితమై ప్రజలకు సమాధానం చెప్పలేని దుస్థితి నెలకొంది. ఫాగింగు, బ్లీచింగ్ చల్లి దోమల నివారణకు చర్యలు తీసుకోవాల్సిందిపోయి, వాటిని పట్టించుకోకుండా నిమ్మక నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున మంత్రులు, ఎమ్మెల్యే ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ వారి ఆదేశాలను కూడా ఖతారు చేయకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా మండల అధికారులు తీరు మార్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆరోగ్య కేంద్రంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయండి

## 24 గంటలు వైద్య సేవలను అందించండి



**వలిగొండ, జులై 16 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నిటిని భర్తీ చేయాలని 24 గంటల వైద్య సేవలు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాటలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ మండల కేంద్రమైన వలిగొండ పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు అవసరం ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని ఖాళీగా ఉన్న రెండు డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో మూడు మొదటి ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని స్వీపర్లు కేవలం ఒక్కరే ఉన్నారని నూతనంగా నిర్మించిన భవనంలో అదనంగా మరొక స్వీపర్ అవసరం ఉందని అదేవిధంగా మేల్ సూపర్వైజర్ ఖాళీగా ఉందని వెంటనే ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం వందలాది మంది ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని నూతనంగా నిర్మించిన భవనంలో ప్రభుత్వం వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు ముఖ్యంగా జనరేటర్ సౌకర్యం లేదని, వేటింగ్ చైర్స్ లేకపోవడం వల్ల వైద్యం కోసం వచ్చే మహిళలు,వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే వెయిటింగ్ చైర్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు. వర్షంతో కురుస్తున్న పాత హాస్పటల్ భవనాన్ని వెంటనే తొలగించి అదనంగా ఆ స్థలంలో నూతన హాస్పిటల్ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సిపిఎం నాయకులు రాధారపు మల్లేశం, వేముల లక్ష్మయ్య, దేశపాక యాదయ్య, పోలేపాక గణేష్ ,స్థానికులు ఎదురుగట్ల యాదగిరి, పోలేపాక శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టండి




## బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు

**మధిర, జులై 16 (నిఘా న్యూస్):** మధిర మున్సిపాలిటీలో గత రెండు నెలల నుంచి పారిశుద్ధ్యం పడకేసిందన్నారు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు. మంగళవారం మధిర మున్సిపాలిటీ అధికారికి బిజెపి ఆధ్వర్యంలో మెమొరడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు నాగేశ్వరావు మాట్లాడుతూ, మున్సిపాలిటీలో 22 వార్డులున్నాయి.పారిశుధ్య నిర్వహణ కకార్మికులున్నారు. కానీ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించక డ్రైనేజీలు దోమలకు పందులకు నిలయంగా మారాయి.మరో వైపు వ్యర్థాలు నిండిపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. ఈ పరిస్థితి దోమల వృద్ధికి అనుకూలంగా మారిందన్నారు. మున్సిపాలిటి అధికారులు, కౌన్సిలర్లు ప్రజల సమస్యలను పట్టించుకోలే దన్నారు. అధికార పార్టీలోకి ఎప్పుడు జంప్ అవుదామా అనే ఆలోచన తప్ప ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్లు ప్రజల సమస్యలు తీర్చడానికి ముందుకు రాకపోవడం దారుణమన్నారు. తక్షణమే పారిశుద్ధ్య పనులు మొదలు పెట్టాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలతో మున్సిపాలిటీ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ మండల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, సోమేశ్వరావు, మర్శకట్ల స్వర్ణకర్, పగిడిపల్లి కాశిరావు, గద్దం శ్రీహరి, పగడాల నాగేంద్రబాబు, కుక్కల రాము, దోర్నాల రవీందర్, గరిదేపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో..

# ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలి



## జిల్లా కలెక్టర్ కి విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ వినతి

**వలిగొండ, జులై 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల సంక్షేమ వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లోపంగా వ్యవహరిస్తున్న ఎస్ ఓ ను సస్పెండ్ చేయాలన్నారు. అదేవిధంగా హాస్టల్లో మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలన్నారు హాస్టల్లో విద్యార్థులకు వాటర్ సరిగ్గా లేక కరెంటు సౌకర్యం సరిగ్గా లేక బాత్రూంలో డోర్లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు అనారోగ్య పరిస్థితి ఎదురవుతే చెప్పడానికి బాధ్యులు వార్డెన్ లేక ఇబ్బందులు పడతా ఉంటే ఉన్న బాధ్యులు ఎస్ఓ పర్యవేక్షణ చేసి విద్యార్థుల బాగోదులు తెలుసుకోవాల్సిన వారు హాస్టల్ కి రాకుండా సమస్యలు తెలుసుకోకుండా తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరించడం జరుగుతుంది. ఈ సరైన పద్ధతి కాదు వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమస్యలన్నీ ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోగా కలెక్టర్ స్పందించి ఈ సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ ఉదయ్ కిరణ్ మండల నాయకులు వేములకొండ వంశీ నరేందర్ ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.





నారాయణపేట జిల్లా, ఉట్కూరు టౌన్ లో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా డాగ్ స్క్వాడ్, బాంబు విచ్చినకర పోలీసు బృందం, పీర్ల చావడిల వద్ద, మజీద్ ల దగ్గర, జన సామర్థ్యం గల ప్రదేశాలలో, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించారు.

*-నారాయణపేట, జులై 16 (నిఘా న్యూస్):*

## ఘనంగా శీతల పండుగ వేడుకలు



బాల్కొండ, జులై 16 (నిఘా న్యూస్): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని బట్టా పూర్ తాండా గిరిజనుల ఆరాధ్య దైవ మైన సంత్ సేవాలాల్ శీతల పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దేవత లైన అమ్మ వార్లకు డప్పు వాయిద్యాలతో యువతులు,తాండా వాసులు గుడుల వద్ద నైవేద్యం ఊరేగింపు గా తీసుకెళ్ళి సమర్పించి, వర్షాలు బాగా కురువాలని,పాడి పంటలు బాగుండాలని, పిల్ల పాపలతో సంతోషంగా ఉండేలా దివించాలని అమ్మ వార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండా పెద్ద మనిషి భూక్యా తిరుపతి నాయక్, తాండా వాసులు భీమ నాయక్, బాధవత్ శివ నాయక్,అంజి నాయక్,భీముడు నాయక్, జగన్ నాయక్, వెంకట్ నాయక్,శ్రిని వాస్ నాయక్, రమేష్ నాయక్, శ్రీధర్ నాయక్,శివ నాయక్,నందు నాయక్,నారాయణ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

## పోలీసులపై దాడి చేసిన వ్యక్తుల అరెస్టు



**వలిగొండ, జులై 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి విధులలో కానిస్టేబుల్ నిరంజన్ శ్రీనివాస్ తో కలిసి అరూరు గ్రామానికి వెళ్లారు అక్కడ మధ్య రాత్రి 12 గంటలకు కొప్పుల మత్స్యగిరి, నార్కట్పల్లి నవీన్, కళ్లెం వీరస్వామి, సబిల్, వీర్లపల్లి శేఖర్ అను వ్యక్తులు పోలీసులకు తారసపడడంతో ఇక్కడ ఎందుకు ఉన్నారు అని ప్రశ్నించగా వీరు పోలీసులతో దురుసుగా ప్రవర్తించి నిరంజన్ అనే కానిస్టేబుల్ పై దాడి చేసి కాళ్లతో తన్నారు వెంటనే విధి నిర్వహణలో ఉన్న పోలీసులు వలిగొండ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో సెక్షన్ ఇంచార్జ్ పురుషోత్తం సిబ్బందితో కలిసి వెంటనే ఐదుగురు నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన అదేవిధంగా దాడి చేసిన వీరిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

## జర్నలిస్టుల డిమాండ్ల పరిష్కారానికి కృషి



**శేరిలింగంపల్లి, జులై 16 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ అన్నారు. వారి సంక్షేమం కోసం ఎల్లవేళలా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులకు శేరిలింగంపల్లి జర్నలిస్టు నాయకులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా విరాహత్ ఆలీ మాట్లాడుతూ గడచిన పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. పలు సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెట్టిందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని జర్నలిస్టుల ప్రధాన సమస్యలు అక్రిడిటేషన్, హెల్త్ కార్డు,ఇళ్ల స్థలాల కోసం ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి సలీం పాషా, ధూపం ప్రసాద్, గున్నాల అనిల్ రెడ్డి, సాద నరేష్, శ్రీనివాస్, వరుణ్, ప్రణయ్, ఎండి యాసిన్, కుమార్ యాదవ్, మహేందర్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# అంగడి సరుకుగా మారిన అక్రిడేషన్

- గతంలో ఉన్న సంఘం జర్నలిస్టులను మోసం చేసింది
- త్వరలో ఆరోగ్య కార్డులు
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీకి సన్మానం



**శేరిలింగంపల్లి, జూలై16 (నిఘా న్యూస్):** విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విధి విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

**టియుడబ్ల్యూజె నూతన కమిటీకి సన్మానం**

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కురుమ కులస్తులకు ఇలవేలుకు అయిన బిరన్న స్వామి ప్రతి ఏటా కురుమ కులస్తులు తొలి ఏకాదశి పండుగ రోజున బీరన్న స్వామికి బోనాల జాతర నిర్వహిస్తారు. రంగసాయి పేటలో వీధి వీధిన మామిడి తోరణాలు కొబ్బరి తోరణాలతో అలంకరిస్తారు. రంగసాయిపేట ప్రాంతం లో మైక్ లను అమర్చి బిరన్న స్వామి చరిత్ర కథను మైకుల ద్వారా బీరన్న నామ స్మరణతో మారుమోగుతాయి. ఈ జాతర నగరంలోని రంగసాయిపేట ఉరుసు కాశిబుగ్గ ఓ సిటీ కరీమాబాద్ ప్రాంతాలలో కురుమలు వైభవంగా బోనాల జాతరకు నగరపాలక సంస్థ రోడ్డు మరమ్మతులు విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేశారు.

*– వరంగల్, జులై 16 (నిఘా న్యూస్):*

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు



**మేడిపల్లి, జులై 15 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు కౌడె పోచయ్య, బండి రమ్య సతీష్ గౌడ్, అలువాల సరిత దేవేందర్ గౌడ్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డిలు మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మలిపెద్ది సుధీర్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్ల చేరికతో పీర్జాదిగూడ మున్సిపల్ కౌన్సిల్లో కాంగ్రెస్ బలం 20కి చేరింది. ఇక బీఆర్ఎస్ కార్పొరేటర్ల సంఖ్య ఆరుకు తగ్గింది. ఈ పరిణామాలతో పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ వశం అయ్యే అవకాశాలు ఏర్ప డ్డాయి. చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అండర్-16లో గోవర్ధన్ అగ్రస్థానం

### సత్తా చాటిన తెలంగాణ సెయిలర్లు



**హైదరాబాద్, జూలై 16 (నిఘా న్యూస్):** 15వ మాన్‌సూన్ రెగట్టా హోరాహోరీగా సాగుతోంది. హుస్సేన్ సాగర్ జలాల్లో జరుగుతున్న పోటీల్లో రెండో రోజు మంగళవారం తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారు. అండర్-16 ఆప్టిమిస్ట్ క్లాస్ సబ్ జూనియర్ ఫ్లీట్ 12 రేసులకు గాను ఐదు రేసులు పూర్తయ్యే సరికి స్థానిక సెయిలర్ గోవర్ధన్ పల్లార తన మెరుపు వేగంతో అందరి దృష్టిని ఆకర్షించాడు. రెండో రోజు మూడు రేసుల్లో పోటీ పడ్డ గోవర్ధన్ ఒకదాంట్లో మొదటి స్థానం మరో రెండింటిలో 8, 4వ స్థానాలు సాధించాడు. మొత్తంగా దేశవ్యాప్తంగా 39 మంది సెయిలర్లు బరిలో నిలిచిన ఈ విభాగంలో అతను అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అండర్18 ఐఎల్‌సీఏ 4 సింగిల్ స్కల్ హ్యాండర్ బాలికల విభాగంలో తెలంగాణకు చెందిన మాన్యా రెడ్డి మూడో స్థానంలో కొనసాగుతోంది.

## అమ్మమ్మను హత్య చెసిన మనవడు

### అమ్మమ్మ రాంబాయ్ ఒంటినిండా రక్తపు మరకలు

### పింఛన్ డబ్బులు ఇవ్వడంలేదని వేధింపులు




**ఖమ్మం, జులై 16(నిఘా న్యూస్):** పింఛన్ డబ్బులు ఇవ్వడంలేదని అమ్మమ్మను దారుణంగా హత్య చేశాడు. ఓ మనవడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా ఇందిరానగర్ లో చోటుచేసుకుంది. ఇందిరానగర్ లోని ఎనభై ఏళ్ల వృద్ధురాలు అమరబోయిన రాంబాయి ఒంటరిగా నివసిస్తోంది. ఒంటరిగా ఉంటున్న తన మనవడు గడ్డం ఉదయ్ ఆలనాపాలనా కోసం రాంబాయి అందరిని వదిలి ఇందిరానగర్ లోనే నివాసం ఉంటోంది. అయితే, మనవడు గడ్డం ఉదయ్ దురలవాట్లకు బానిసై డబ్బుల కోసం తరచూ రాంబాయిని వేధించేవాడని తెలుస్తోంది. సోమవారం రాత్రి సమయంలో వృద్ధురాలు రాంబాయి ఇంటికి వచ్చిన మనవడు గడ్డం ఉదయ్ పింఛన్ డబ్బులు ఇవ్వాలని రాంబాయిని వేధింపులకు గురిచేశాడు. అయితే, తెల్లవారు జామున అనారోగ్యంతో అమ్మమ్మ చనిపోయిందంటూ స్థానికులను పిలిచాడు మనవడు గడ్డం ఉదయ్. మంచంలో ఒంటినిండా తీవ్రగాయాలతో పడిఉన్న రాంబాయి మృతదేహాన్ని చూసి నిర్ఘాంత పోయిన స్థానికులు ఉదయ్ ను చితకబాది పోలీసులకు సమాచారం అందించారు. రాంబాయి శరీరంపై మెడ, నడుము, ఛాతీ భాగంలో గాయాలు కనిపించడంతో మనవడు ఉదయ్ రాంబాయిపై అత్యాచారం చేసి హత్య చేసి ఉంటాడని స్థానికులు అనుమానిస్తున్నారు. వృద్ధురాలు రాంబాయి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఖమ్మం టూటౌన్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం రాంబాయి మృతదేహం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వస్తే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. నిందితుడు గడ్డం ఉదయ్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు. ఇందిరానగర్ కాలనీ వాసులు గడ్డం ఉదయ్ ను ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చిన్నారులతోనూ గతంలో ఉదయ్ అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఉదయ్ ప్రవర్తనా తీరుపై కాలనీవాసులు ఆరోపణలు చేశారు.

# బిజెపిని ఓడించడమే సిపిఎం లక్ష్యం

- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆశించిన స్థాయిలో లేదు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




**మధిర, జులై 16(నిఘా న్యూస్):** భారత రాజ్యాంగాన్ని మార్చటమే లక్ష్యంగా పెట్టుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మధిర మండల పరిధిలో సిపిఎం జిల్లాస్థాయి ప్లీనరీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ,బుక్య వీరభద్రం,పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడారు. దేశంలో,తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా సాంస్కృతిక, సామాజిక రంగంలో కూడా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ఆశించిన స్థాయిలో లేదన్నారు. పార్లమెంటు ఎన్నికలలో గతం కంటే కాంగ్రెస్ బలం పెరిగిందన్నారు. బిజెపి 370 ఎంపీ స్థానాలు లక్ష్యంతో బరిలోకి దిగిందని కానీ ఓడిపోయిందన్నారు. ఒకరకంగా బిజెపి పై ఇండియా కూటమి విజయం సాధించిందన్నారు. కేంద్రంలో బిజెపి బలం తగ్గినా పరిపాలనలో ఏమాత్రం తేడా ఉండదు అన్నారు. బిజెపి లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో ఓ మార్పు వచ్చి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ బలం భారీగా తగ్గిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో బిజెపి మతోన్మాద ప్రమాదం పొంచి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని పెరగకుండా చేయటమే సిపిఎం రాష్ట్ర కమిటీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మత తత్వాన్ని రెచ్చగొట్టడం బిజెపికి తేలికగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కమ్యూనిస్టుల బలం పెరగవలసి ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో గల ప్రాంతీయ పార్టీలు ఓడిపోగా ఇండియా కూటమిలో గల ప్రాంతీయ పార్టీల బలం పెరిగిందన్నారు. గతంలో బిజెపి ఉత్తర భారతదేశంలో బలంగా ఉండేదని కానీ ఇటీవల జరిగిన ఎన్నికలలో బాగా బలహీన పడిందని కానీ దక్షిణాది రాష్ట్రాలలో బలం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల రెండు లక్షల రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతుందని విమర్శించారు. ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాతంత్ర సంఘటనను నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాచర్ల భారతి, బొంతు రాంబాబు, యనమదల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ప్రకృతి వ్యవసాయం

### అన్ని రాష్ట్రాలకు ఏపీ నుంచి సూచనలు

### కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, జూలై 16(నిఘా న్యూస్):** ప్రపంచ దేశాలకు మన రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్న ఇండోనేషియా, శ్రీలంక ,జాంబియా,రూవాండ దేశాలకు ఛాంపియన్ రైతులను పంపించి తద్వారా సాంకేతిక మద్దతును సమకూర్చేందుకు ఆర్.వై.ఎస్.ఎస్. సంసిద్ధం అవుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 45 దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించడం గర్వకారణం అని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో నిగూఢమై ఉన్న సైన్స్ ను అర్థం చేసుకొనేందుకు వివిధ దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటించారని, ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. దేశంలోనే మొదటి సారిగా ఏపిసిఎంఎఫ్ కార్యక్రమానికి వచ్చిన ప్రతిష్ఠాత్మక గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ అవార్డు అందుకొని పోర్చుగల్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారులు టి.విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ మంత్రి అచ్చెన్నాయుడును మంగళవారం కలిశారు.

# ఏడు నెల్లయినా.. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే

- మాటలు, మూటలు, ముఠాలతోనే కాంగ్రెస్ పాలన
- పేరుకు పోయిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు
- ఉన్నతవిద్యకు పేద విద్యార్థులు దూరం
- ఎంఎస్ఎంఈ లకు ఆగిపోయిన సబ్సిడీలు,
- 3,300 కోట్లకు పైగా బకాయిలు
- నత్తనడకన ఫోన్ ట్యాపింగ్,కాళేశ్వరం స్కాం విచారణ



**హైదరాబాద్, జూలై 16 (నిఘా న్యూస్):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలనను గాలికి వదిలేసి, కేవలం మాటలు, మూటలు, ముఠాలతోనే కాలం వెల్లదీస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, రైతులకు అనేక రకాల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో మాత్రం వెనుకడుగు వేస్తోందన్నారు. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లను ఏర్పాటు చేసుకున్నవారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు నిలిచి పోయాయన్నారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న రూ. 3,300 కోట్ల బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా కూడా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక పోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్యారంటీ పథకాలను రేషన్ కార్డు ఉన్నవారికే ఇస్తామని చెప్పడంతో కార్డులు లేని వాళ్లు ఆ పథకాలను అందుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టులో స్కాం, సెక్రటేరియట్ నిర్మాణంలో అత్యధిక వ్యయానికి సంబంధించిన అంశాలపై విచారణ జరపడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడగు వేస్తోందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడంతో పాటు ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు కొండలా పేరుకు పోయాయన్నారు. ముఖ్యమంత్రి నుంచి మొదలు సంబంధిత మంత్రుల వరకు ఫీజు రీయింబర్స్ మెంట్ త్వరలోనే చెల్లిస్తామని మాటలు చెప్పారు. ఇంతవరకు బకాయిలు చెల్లించింది లేదు. విద్యాసంస్థలకు ప్రభుత్వం సుమారు రూ. 6500 కోట్ల బకాయిలు చెల్లించాలి. రాష్ట్రంలో 15 వేల చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రభుత్వం వివిధ రకాల సబ్సిడీ కింద సుమారు రూ.3,300 కోట్ల బకాయిపడింది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండటంతో విద్యాసంస్థల మేనేజ్‌మెంట్లు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తపరిచారు. ప్రతి ప్రభుత్వ పథకానికి రేషన్ కార్డే ప్రామాణికం, వివిధ రకాల ఉపకార వేతనాలు అందాలన్నా రేషన్ కార్డే ముఖ్యం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా కూడా రేషన్ కార్డుల ఊసెత్తక పోవడంతో కార్డులు లేని వాళ్లు ప్రభుత్వ పథకాలను అందుకోలేకపోతున్నారు. ప్రభుత్వం వెంటనే అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఒక్కో పోటీ పరీక్ష మధ్య నిర్ణీత కాల వ్యవధి ఉండాలి. కాని, విద్యార్థులు నిరుద్యోగుల మధ్య గొందరగోళం నెలకొంది. వైద్యశాఖలో అత్యవసర సేవలు అందించే గాంధీ, ఉస్మానియా, నీలోఫర్ వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులు ప్రైవేటు మెడికల్ షాపులకు వెళ్లి మందులు కొనుక్కొనే పరిస్థితి ఎదురైంది. ఈ అంశాలపై భారతీయ జనతా పార్టీ ప్రజల్లోకి వెళ్లి పోరాటం చేస్తుందని ప్రభాకర్ పేర్కొన్నారు.

## వైభవంగా అమ్మవారి ఊరేగింపు



**శ్రీకాళహస్తి, జూలై 16 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన అనుబంధమైన శ్రీ ధర్మరాజుల సమేత ద్రౌపతి దేవి వార్షిక బ్రహ్మోత్సవాలలో మంగళవారం ఉదయం ధర్మరాజులు స్వామిని శ్రీకృష్ణుడు ద్రౌపతి అమ్మవారిని సుందరంగా గజమాలతో చక్కగా అలంకరించి మంగళ వాయిద్యాలతో వేల తాళాలతో పురవీధుల్లో ఊరేగించారు ఈ కార్యక్రమంలో ఆలయ సబ్ టెంపుల్ ఇన్చార్జ్ దుర్గా రజిని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌకి మఠంలో శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం

### జీవితంలోని అంధకారాన్ని తొలగించే శక్తి గురువుకే ఉంది

### శ్రీ కాశీజ్ఞాన సింహాసనాదిశ్వర 1008 శ్రీశ్రీశ్రీ డాక్టర్ చంద్ర శేఖర్ శివ చార్య మహాస్వామి



**సంగారెడ్డి, జులై 16(నిఘా న్యూస్):** లోకంలో పడి పంటలతో పల్లెలు విరాజిల్లాలని గొప్ప సంకల్పం తో చేపట్టిన మహా శివ పంచాక్షరీ కోటి యజ్ఞం మని శ్రీ కాశీ జ్ఞాన సింహసనాదీశ్వర 1008 శ్రీశ్రీశ్రీ డాక్టర్ చంద్ర శేఖర శివ చార్య అన్నారు. మంగళవారం సదాశివపేట చౌకి మఠంలో శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం నాల్గవ రోజు వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా జగద్గురు ఉపదేశించారు. సామూహిక దైవ అర్చనలు సకల జనులకు సుఖ సంతోషాలను కలిగిస్తాయని తెలిపారు. సమాజం లో అంధకారం తొలగిస్తుందని తెలిపారు. గురువు సమక్షంలో శివ నామ జపం చేయడం మానవ అదృష్టమని పేర్కొన్నారు. నాలుగు రోజులుగా సదాశివపేట శివ నామస్మరణ మారు మ్రోగుతుందని పట్టణం సుశోబితం కానున్నదని తెలిపారు. మారు మూల గ్రామాల ప్రజలు శివ కోటి పంచాక్షరీ జపంలో పాల్గొనటం మంచి సంప్రదృమని పేర్కొన్నారు. భక్తులు నిత్యం శివ పంచాక్షరీ జపంతో పూజలు చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. శివ నామం విజ్ఞాన బుద్ధి కలిగిస్తాయని తెలిపారు. 9 రోజులు శివ నామ కోటి జప యజ్ఞంలో భక్తులు పాల్గొని ఆ దైవ కృపకు ఆరాధ్యులు కావలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరా శైవ శ్రీ శ్రీ మహంత్ సిద్దేశ్వర మహారాజ్ బర్ధిపూర్ సమాజం చౌఖి మఠం నందగిరి అధ్యక్షులు చీల మల్లన్న పిల్లోడి విశ్వనాథం ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, కోశాధికారి పులు మామిడి వీరేశం, ఉపాధ్యక్షులు బస్వరాజ్, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఫ్లెక్సీలు చించివేసిన బిఆర్ఎస్

### బోనాల చెక్కుల పంపిణీ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటో లేదని నిరసన



సికింద్రాబాద్, జూలై 16 (నిఘా న్యూస్): బోనాల కోసం ఆలయాల అభివృద్ధి కోసం ఇచ్చే చెక్కుల పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద చెక్కులు పంపిణీ కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బ్యానర్లో ఎమ్మెల్యే పద్మారావు ఫోటో లేకుండా మొత్తం కాంగ్రెస్ ఫోటోలు వేసుకున్నారని ఇదెక్కడి న్యాయం అంటూ, కనీసం ప్రోటోకాల్ అయినా కాంగ్రెస్ నేతలు పాటించారా అని టిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. బ్యానర్ ని చించేశారు. దీంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య ఉద్రిక్త నెలకొంది. ఏసీపి జైపాల్ రెడ్డి జోక్యం చేసుకొని సమస్యని సద్దుమనిగేలా చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com